


## ఆదిలాబాద్ జిల్లా అన్ని రంగాల్లో ముందుండాలి

◆ జిల్లా గుస్సాడీ కళాకారునికి పద్మశ్రీ అవార్డు రావడం గర్వకారణం
◆ జిల్లా యువజనోత్సవంలో జిల్లా కలెక్టర్ రాజార్షి షా ◆ ఉత్సాహంగా జిల్లా స్థాయి యువజనోత్సవాలు



# ప్రభాత సమాచారం


https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ బుధవారం | 5 నవంబర్ 2025 | ■ 14 పేజీలు

# సామాజిక తెలంగాణే లక్ష్యం

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

■ ఆదిలాబాద్ నుంచే పోటీ చేస్తా ■ జిల్లాలో తీవ్ర సమస్యలున్నాయి ■ ఎజెండా నచ్చిన వారికి, నచ్చని వారికి సైతం స్వాగతం
■ జాగృతిని బలోపేతం చేసి ప్రజల సమస్యలు తీరుస్తాం ■ నాలుగు నెలల పాటు ప్రజలతోనే ■ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత
■ మేధావులు, విద్యావేత్తలతో సమావేశం ■ గ్రంధాలయంలో నిరుద్యోగులతో మాటా మంతి ■ రిమ్స్ ఆస్పత్రిని సందర్శించి రోగులకు పరామర్శ
■ వైద్య విద్యార్థుల సమస్యలపై ఆరా ■ నాగోబా ఆలయంలో పూజలు ■ ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపం వద్ద నివాళులు ■ రెండో రోజు జాగృతి జనం బాట

వచ్చే ఎన్నికల్లో ఆదిలాబాద్ నుంచి పోటీ చేస్తానని తెలంగాణ జాగృతి చీఫ్ కల్వకుంట్ల కవిత కుండ బద్దలు కొట్టారు. ఇక్కడి సమస్యలు చూస్తే పోటీ చేయాలనిపిస్తోందన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో తీవ్రమైన సమస్యలున్నాయని చెప్పారు. ఇక్కడి అభివృద్ధి చూస్తే 15,16వ శతాబ్దంలో ఉన్నట్టుగా అని పిస్తోందన్నారు. ప్రకృతి వనరులకు నిలయమైన ఆదిలాబాద్ బాగా వెనుకబడి పోయిందన్నారు. ఇక్కడి సమస్యలపై గట్టి పోరాటం చేస్తానన్నారు. చట్ట సభల్లో పోరాడి అభివృద్ధికి పాటుపడతానని చెప్పారు. పత్తిరైతులు సంక్షోభంలో ఉన్నారన్నారు. సాగు నీరందక రైతాంగం ఇబ్బంది పడుతున్నారుని ఆవేదన వ్యక్తం చేశారు. తేమశాతం పెంచాలని కేంద్రంపై ఒత్తిడి పెంచనున్నట్టు కవిత చెప్పారు. ఆదిలాబాద్లో చెప్పుకోదగ్గ పరిశ్రమలు ఒక్కటి కూడా లేవన్నారు. సమస్యలకు పరిష్కారం తెలంగాణ రావడం అనుకున్నాం కానీ రాష్ట్రం వచ్చాక కూడా కొన్ని సమస్యలున్నాయన్నారు. అంతకుముందు రిమ్స్ ఆస్పత్రిని సందర్శించి రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఇంద్రవెల్లి అమరుల స్థూపం వద్ద నివాళులర్పించి, నాగోబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.


వివరాలు2లో


చేప పిల్లలను విడుదల చేస్తున్న కలెక్టర్



## మత్స్యకారులకు ఉపాధి కోసం
# ఉచిత చేప పిల్లల పంపిణీ

■ భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
■ 'గూడెం'లో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ కుమార్ దీపక్

మత్స్యకారుల సంక్షేమంలో భాగంగా వారికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం లక్షెట్టిపేట మండలం గుల్లకోట ప్రాంతంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు బ్యాక్ వాటర్లో చేప పిల్లలను వదిలారు. అనంతరం రెండవ అన్నవరంగా పేరుగాంచిన దండేపల్లి మండలం గూడెం శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో ఆలయ ఈ.ఓ. శ్రీనివాస్‌తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు.

## ఆదిలాబాద్‌లో 'పోలీస్ అక్క'
# కార్యక్రమానికి శ్రీకారం

■ లాంఛనంగా ప్రారంభించిన ఎస్పీ అఖిల్ మహాజన్
■ షీ టీంతో సంయుక్తంగా పోలీసు అక్క కార్యక్రమం -5లో



## వరద నష్ట ప్రభావిత ప్రాంతాల్లో
# మరమ్మత్తులు పూర్తి చేయాలి




వర్షాకాలం భారీ వర్షాలు కురిసి వరదలు సంభవించినప్పుడు జిల్లాలోని వివిధ ప్రాంతాలలో జరిగిన నష్టానికి సంబంధించి నివారణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో వివిధ విభాగాల ఇంజనీరింగ్ శాఖల అధికారులతో వరద నష్ట నివారణ చర్యలపై సమావేశం నిర్వహించారు.



నిత్య శాఖల ద్వారా వ్యక్తి నిర్మాణం చేయడంతో పాటు సంఘటిత సమాజాన్ని నిర్మించడమే రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ లక్ష్యమని ఆర్ఎస్ఎస్ దక్షిణమధ్య క్షేత్ర ప్రచారక్ శ్రీరాం భరత్ కుమార్ అన్నారు. ఆర్ఎస్ఎస్ ఏర్పడి వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో మంగళవారం సాయంత్రం శతాబ్ది ఉత్సవం, పథసంచలన్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

## మార్మోగిన హనుమాన్
# నామస్మరణ



# మత్స్యకారులకు ఉపాధి కోసం
# ఉచిత చేప పిల్లల పంపిణీ

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
మత్స్యకారుల సంక్షేమంలో భాగంగా వారికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం గుల్లకోట ప్రాంతంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు బ్యాక్ వాటర్ లో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025 - 26 సంవత్సరానికి గాను జిల్లాలో 223.93 లక్షల చేప పిల్లలు పెంచేందుకు ప్రతిపాదన సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 380 చెరువులు/రిజర్వాయర్లు ఉన్నాయని, వీటిలో 369 సీజనల్ చెరువులలో 115.65 లక్షల 35- 40 మిల్లీమీటర్ల సైజు గల చేప పిల్లలు, 5 పేరినియల్, 6 రిజర్వాయర్లలో 108.28 లక్షల 80- 100 మిల్లీమీటర్ల సైజు గల చేప పిల్లలను వదలడం కొరకు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గంలో 51.58 లక్షల ఉచిత చేప పిల్లలు పంపిణీ చేయడం జరుగుతుందని, 15 నుండి 20 రోజులలో కార్యక్రమాన్ని పూర్తిచేసే విధంగా రూట్ మ్యాప్ తయారుచేసి ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గుల్లకోట ప్రాంతంలో మంగళవారం రోజున 24 లక్షల 42 వేల చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. చేపలపై ఆధార పడిన మత్స్య సొసైటీలు, మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు మొబైల్ చేపల విక్రయ వాహనాలను నడిపించేందుకు ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి, మార్చి 2026 నాటికి చేప పిల్లలు వృద్ధి చెందుతాయని, దాదాపు 1 వేయి మంది చేపలు పట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లాలో వినియోగంతో పాటు ఎగుమతి చేసేందుకు సరిపడా చేపల అభివృద్ధి జరుగుతుందని, ప్రణాళిక ప్రకారం సకాలంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం గుల్లకోటలో లక్ష్మి ప్రసన్న గ్రామ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం వరి ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని తెలిపారు. జిల్లాలో 345 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్నరకం వడ్లకు గత సంవత్సరం మాదిరిగా మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపా యల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి 20 టార్పాలిన్ కవర్లను అందించడం జరిగిందని, ఎవరికైనా రానట్లయితే మార్కెటింగ్ అధికారుల సమన్వయంతో టార్పాలిన్ కవర్లను పొందాలని, అకాల వర్షాల నుండి ధాన్యం తడవకుండా కాపాడాలని తెలిపారు. ఒకవేళ ధాన్యం తడిచినట్లైతే వెంటనే తమకు సమాచారం అందించాలని, డ్రయ్యర్స్, క్లీనర్స్ సరిపడా అందుబాటులో ఉన్నాయని, వాటిని వినియోగించి ధాన్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేసేందుకు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టడం జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, గోనె సంచులు, టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# బయోమెడికల్ వ్యర్థాలను
# బహిరంగ స్థలంలో వేయవద్దు

**- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు**
**- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
ఆసుపత్రులు, వెటర్నరీ హాస్పిటల్స్, పరిశ్రమల్లో ఉత్పత్తి అయ్యే మానవ, రసాయన వ్యర్థాలను సాధారణ చెత్తలో కలపరాదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో బయో మెడికల్ వెస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్-2016 అమలుపై జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బయోమెడికల్ వ్యర్థాలను గుర్తింపు పొందిన సంస్థల ద్వారా మాత్రమే శాస్త్రీయ పద్ధతిలో ధ్వంసం చేయాలని సంబంధిత విభాగాల అధికారులకు సూచించారు. ఆసుపత్రులు, వెటర్నరీ విభాగాలు, పరిశ్రమలు ఉత్పత్తి చేసే వ్యర్థాలను మున్సిపల్ చెత్తలో కలిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రాణాంతకమని, ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పు కలగవచ్చని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా. నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ డా. జై సింగ్ రాథోడ్, మున్సిపల్ కమిషనర్ రాజు, కమిటీ సభ్యులు, బయోమెడికల్ వెస్ట్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# రైతులకు ఇబ్బంది కలుగకుండా కొనుగోలు చేపట్టాలి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పత్తి కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులతో పత్తి కొనుగోలు ప్రక్రియ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియ రైతులకు ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వం సి సి ఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. 2025- 26 సంవత్సరంలో మద్దతు ధర క్రింద సి.సి.ఐకు పత్తి విక్రయించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్‌లో రైతులు తమ వివరాలు నమోదు చేసుకుని, పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈసారి ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 స్థాయిలలో స్లాట్ బుకింగ్ జరుగుతుందని, ఎల్ 1 లో 75 శాతం స్లాట్ బుకింగ్ తర్వాత ఎల్ 2 ఓపెన్ అవుతుందని, ఎల్2లో 75 శాతం స్లాట్ బుకింగ్ తర్వాత ఎల్ 3 ఓపెన్ అవుతుందని, రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనల ప్రకారం పత్తిలో తేమ శాతం, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. లక్షెట్టిపేట, బెల్లంపల్లి/తాండూర్ ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాలు త్వరగా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. దళారులు కొనుగోలు చేసిన పత్తిని కొనుగోలు కేంద్రాల లోనికి అనుమతించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్, విద్యుత్ శాఖ అధికారి ఉత్తమ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా పత్తి కొనుగోలు చేయాలి



**తలమడుగు, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం రైతులను ఆదుకునే విధంగా ఉండాలి గానీ నష్టం చేసే విధంగా ఉండకూడదని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూమారెడ్డి అన్నారు. తలమడుగు మండల కేంద్రంలోని రైతుల సమస్యల పట్ల తహశీల్దార్ రాజ్ మోహన్ కు వినతిపత్రాన్ని అందజేశారు. కిసాన్ సంఘ్ మండల నాయకులు వెంకట్ రెడ్డి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ 18% తేమ వరకు సీసీఐ ఎకరానికి 12 క్వింటాళ్ల పత్తి పంటను కొనుగోలు చేయాలని అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా సకాలంలో పంటను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని అన్నారు. ఫసల్ బీమా వచ్చే రబీ కాలానికి వేయాలని సూచించారు. అధిక వర్షానికి నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం అందించాలని కోరారు. రాష్ట్రమంతటా వరితో పాటు రైతు పండించే ప్రతి పంటకు 500 బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎకరానికి 7 కుంటలు తీసుకుంటుంది అలా కాకుండా ప్రతి ఏటా ఎలా కొనుగోలు చేస్తుందో అలాగే ఎకరానికి 12 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ తలమడుగు తాంసి అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ఉమకాంత్ రెడ్డి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రైతులు నరేందర్ రెడ్డి, ప్రేమేందర్ రెడ్డి, రామ్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, అశోక్, వినోద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భక్తజన సంద్రమైన టోంకిని
# హనుమాన్ ఆలయం

**సిర్పూర్ (టి), నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టీ) మండలం టోంకినిలో ఉన్న ప్రముఖ హనుమాన్ ఆలయానికి 24వ మహాపాదయాత్రతో భక్తులు మంగళవారం చేరుకున్నారు. కాగజ్‌నగర్ పట్టణం నుండి మహాపాదయాత్రగా వస్తున్న భక్తులు ఉదయం ప్రారంభమై టోంకిని ఆలయానికి చేరుకున్నారు. గత 24 ఏళ్ళుగా ప్రతీ ఏడాది కార్తీక మాసంలో సిద్ది హనుమాన్ ఆలయానికి మహాపాదయాత్ర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. మహాపాదయాత్ర భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. వేలాది మంది భక్తులు వచ్చే మహాపాదయాత్రకి ఆలయ కమిటీ, పటిష్ట ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచి భక్తులు వేలమంది క్యూ లైన్లలో నిలబడి ఉన్నారు. కౌటాల సీఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



# భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

## విద్యార్థులకు చక్కటి విద్యాబోధన అందించాలి - గూడెం ఆలయంలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**దండేపల్లి, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
రెండవ అన్నవరంగా పేరుగాంచిన జిల్లాలోని దండేపల్లి మండలం గూడెం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం రోజున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం ఆలయ ఈ.ఓ. శ్రీనివాస్‌తో కలిసి సత్యనారాయణ స్వామిని దర్శించుకుని కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయానికి దాదాపు 1 లక్ష మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పోలీసు బందోబస్తు, తాగునీరు, భారీకేడ్లు, ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా అగ్నిమాపక వాహనాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. భక్తులకు అవసరమైన పూజ స్థలం, సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. అనంతరం మండలంలోని ద్వారక గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలో చేప



ట్టిన షెడ్యూల్డ్ తెగల సంక్షేమ వసతి గృహ భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పాఠశాలను సందర్శించి తరగతి గదులు, మధ్యాహ్న భోజన నిర్వహణ, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యా బోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన



విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాలలో పూర్తి స్థాయిలో సౌకర్యాలు ఉన్నందున విద్యార్థుల సంఖ్య పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులతో మా



ట్లాడుతూ పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాలు, విద్యా బోధన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఏఎన్ఎంల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**రెబ్బెన, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
రెండో స్థాయి మహిళా ఆరోగ్య సిబ్బందికి గత రెండు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రెబ్బెన పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రిషికకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ... 2 నెలలుగా వేతనాలు అందక 2వ ఏఎన్‌ఎంలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇటీవల ఎంహెచ్ఎస్ఆర్‌బీ, ల్యాబ్ టెక్నీషియన్, నర్సింగ్ ఆఫీసర్ నియామక పరీక్షల ఫలితాలను వెంటనే విడుదల చేయాలని, 7 నెలల బకాయిలను చెల్లించాలని, ప్రతి నెల 1వ తేదీనే వేతనాలు చెల్లించే విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. 100% గ్రాస్ సాలరీ అమలులోకి తీసుకోరావాలన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పనులను వేగవంతం చేయాలి

**వాంకిడి, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పనులను లబ్ధిదారులు వేగవంతం చేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. వాంకిడి మండలం జైత్‌పూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామం మొదటి విడత ఇందిరమ్మ మోడల్ గ్రామంగా ఎంపికైందని చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో నిర్మాణాలు చివరి దశలో ఉండడం సంతృప్తికరంగా ఉందని అభినందించారు. త్వరంలో ప్రారంభానికి సిద్ధం చేసేలా పనులు పూర్తి చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.



కలెక్టర్ వెంట పీడీ వేణుగోపాల్, ఇంజనీరింగ్ అధికారులు, కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## తలండి శ్రావణి కుటుంబానికి న్యాయం చేయాలి

**ఆసిఫాబాద్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
దహెగాం మండలం గెర్రె గ్రామంలో దారుణ హత్యకు గురైన ఆదివాసీ మహిళ తలండి శ్రావణి కుటుంబానికి న్యాయం చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్పీ కాంతిలాల్ పార్టీను కోరారు. శ్రావణి(21) పర్ధాన్ తెగకు చెందిన ఆమె 2024లో



బీసీ(బెస్త) వర్గానికి చెందిన శివార్ల శేఖర్‌ను వివాహం చేసుకుందని, ఇటీవల 9 నెలల గర్భిణీగా ఉన్న శ్రావణి గత 18 అక్టోబర్ ఉదయం ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో, ఆమె మామ శివార్ల సత్తయ్య గొడ్డలితో దాడి చేసి ఆమెను అతి కిరాతకంగా హత్య చేశాడని, హత్యలో సత్తయ్యతో పాటు కుమారుడు శివార్ల కుమార్, కోడలు కవిత కూడా పాత్రధారులని ఆరోపించారు. ఈ ఘటనపై బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు.



## పనుల గుర్తింపునకు గ్రామ సభలు

**వాంకిడి, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
మండలంలోని కనార్గాం, పాటగూడ, చిచ్చుపల్లి, గోయగాం గ్రామపంచాయతీలలో ఉపాధి హామీ పథకంలో రాబోయే 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్లానింగ్ ప్రాసెస్‌లో భాగంగా కొత్త పనుల గుర్తింపు కోసం మంగళవారం గ్రామ సభలు నిర్వహించారు. కనార్గావ్ గ్రామ సభకు హాజరు అయిన ఉపాధి హామీ ఏపీఓ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో గత సంవత్సరం జరిగిన పనుల వివరాలు, కూలీలకు చెల్లించిన వేతనాలు వివరించారు. కొత్త పనుల కొరకు రైతులు స్థానిక పంచాయతీ కార్యదర్శి దగ్గర జాబ్ కార్డ్ , పట్టా పాస్ బుక్ జిరాక్స్ లతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో అనుమతించబడిన పనుల జాబితాను గ్రామ సభలో ప్రజలకు చదివి వినిపించారు. గ్రామ సభలో సాంకేతిక సహాయకుడు బొమ్మెన వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి సౌమ్య, క్షేత్ర సహాయకుడు రాజ్ కుమార్, పెసా మొబిలైజర్, ఉపాధి హామీ కూలీలు, రైతులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలి

### జిల్లా పశు వైద్యాధికారి రామారావు

**తలమడుగు, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
ప్రతీ ఒక్కరు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని ఆదిలాబాద్ జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ రామారావు పేర్కొన్నారు. మంగళవారం తలమడుగు మండలం దేవాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరన్ని ఆయన సందర్శించారు. అనంతరం పశు వైద్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో తలమడుగు మండల పశు వైద్యాధికారి వైద్యులు లావణ్య, సాయి ప్రసాద్, గోపాలామిత్రాలు ఉన్నారు.



## 10 నుంచి 'అగ్నివీర్' రిక్రూట్‌మెంట్ ర్యాలీ

**ఆదిలాబాద్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ యువతకు ఇండియన్ ఆర్మీ గుడ్‌న్యూస్ చెప్పింది. భారత సైన్యంలో చేరేందుకు తెలంగాణలో 'అగ్నివీర్' రిక్రూట్ మెంట్ ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ అగ్నివీర్ల నియామక ర్యాలీ ఈ నెల 10 నుంచి 22 వరకు హన్మకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరగనుందని ఆర్మీ రిక్రూట్‌మెంట్ బోర్డు తెలిపింది. చెన్నై జోన్ రిక్రూటింగ్ ఆఫీస్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ ఆఫీస్ సమన్వయం, తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ఈ ర్యాలీ చేపట్టారు. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల అభ్యర్థులు ఈ రిక్రూట్‌మెంట్‌లో పాల్గొనే అవకాశం కల్పించారు. అగ్నివీర్ జనరల్ డ్యూటీ, టెక్నికల్, క్లర్క్/స్టోర్ కీపర్ టెక్నికల్, ట్రేడ్స్ మెన్ తదితర పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. దీనికి పదో తరగతి అర్హత ఉండాలని సూచించారు. అభ్యర్థులు తమకు జారీ చేసిన అడ్మిట్ కార్డుతో పాటు అవసరమైన అన్ని డాక్యుమెంట్లను తీసుకురావాలని బోర్డు సూచించింది. సంబంధిత నోటిఫికేషన్ ఇప్పటికే మార్చి 12 విడుదలై www.joinindianarmy.nic.inవెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసినట్లు బోర్డు తెలిపింది. ప్రక్రియ పూర్తి పారదర్శకంగా




జరుగుతుందని బోర్డు అధికారులు తెలిపారు. నియామక సంబంధిత వివరాల కోసం అభ్యర్థులు సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూట్‌మెంట్ కార్యాలయాన్ని టెలిఫోన్ నంబర్లు 040-27740059, 27740205లకు సంప్రదించ వచ్చన్నారు.



### జిన్నింగ్ మిల్లుల మూసివేత

# పత్తి కొనుగోళ్లపై కలెక్టర్ సమీక్ష

### రైతుల ప్రయోజనాల దృష్ట్యా కొనుగోలు ప్రక్రియ ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలి



**ఆదిలాబాద్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ కాటన్ జిన్నింగ్ మిల్స్ అసోసియేషన్ నవంబర్ 6 నుండి జిన్నింగ్ మిల్లులను నిరవధికంగా మూసివేయనున్నట్లు ప్రకటించడంతో ఆదిలాబాద్ జిల్లా అధికారయంత్రాంగం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం సీసీఐ, జిన్నింగ్ మిల్లుల యజమానులు, మార్కెటింగ్, వ్యవసాయ, రవాణా, అగ్నిమాపక శాఖల అధికారులతో పత్తి కొనుగోళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని జిన్నింగ్ మిల్లులు నవంబర్ 6వ తేదీ నుండి నిరవధికంగా మూసివేయనున్నట్లు తెలంగాణా కాటన్ జిన్నింగ్ మిల్స్ అసోసియేషన్ ప్రకటించిన నేపథ్యంలో, జిల్లా స్థాయిలో పరిస్థితులను సమీక్షించామని తెలిపారు. సీసీఐ వారు జిన్నింగ్ మిల్లులకు జాబ్ వర్క్ కేటాయింపును 1, 2 విధానంలో నిర్వహించడం పట్ల మిల్లుల యజమానులు అభ్యంతరం వ్యక్తం చేశారని, ఈ అంశంపై జిల్లా స్థాయి కమిటీ చర్చించి అభిప్రాయాలను రాష్ట్ర స్థాయికి నివేదించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ముంబాయి) స్థాయిలో తీసుకునే తుది నిర్ణయం ప్రకారం పత్తి కొనుగోళ్లు కొనసాగుతాయని తెలిపారు. రైతుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని కొనుగోలు ప్రక్రియ ఎటువంటి అంతరాయం లేకుండా జరిగేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే సీసీఐ వారు నవంబర్ 3వ తేదీ నుండి ఎకరాకు పత్తి కొనుగోలు పరిమితిని 11.74 క్వింటాళ్ల నుంచి 7 క్వింటాళ్లకు తగ్గించినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి మార్కెటింగ్ శాఖ నిర్ణయం వచ్చిన తరువాత, సాఫ్ట్‌వేర్‌లో ఎకరానికి 7 క్వింటాళ్లకు మించి దిగుబడి ఉన్న రైతుల పత్తి కొనుగోళ్లు సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారి ధృవీకరణతోనే అనుమతిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని పత్తి మార్కెట్‌యార్డుల్లో కొనుగోలు కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, అదనపు ఎస్పీ సురేందర్ రావు, మార్కెటింగ్ అధికారి గజానన్, జిన్నింగ్ మిల్లుల యజమానులు, అధికారులు పాల్గొన్నారు.

### ప్లాస్టిక్ రహిత గ్రామ

## పంచాయతీలుగా తీర్చిదిద్దాలి

**మందమర్రి, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలను ప్లాస్టిక్ రహిత గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దారని మండల పంచాయతీ అధికారి సత్యనారాయణ కోరారు. మంగళవారం మండలంలోని మామిడిగట్టు గ్రామ పంచాయతీని సందర్శించి కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో పారిశుధ్య కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించి, ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూడాలన్నారు. ఇంటింటికి తిరిగి చెత్త సేకరించే సమయంలో గ్రామపంచాయతి ట్రాక్టర్లలో తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా సేకరించి, కంపోస్టు షెడ్ నందు వర్మీ కంపోస్ట్ ఎరువును తయారు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఇంటి పన్ను వసూలును వేగవంతం చేసి ఈనెల 15 వరకు అన్ని గ్రామ పంచాయతీలలో 100 శాతం పూర్తి చేయాలన్నారు. అన్ని రకాల రిజిష్టర్లు నిర్వహిస్తూ, వాటిని అప్డేట్ చేయాలన్నారు. ఆర్టీఐ దరఖాస్తులకు సమాధానాలు ఇవ్వాలన్నారు. ఫైనాన్సియల్ ఆడిట్ పేరాలను డ్రాప్ చేయించుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి పాల్గొన్నారు.




## నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం



**నిర్మల్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని నిర్మల్ టీజీ ఆర్టీసీ డిపో పరిధిలో బుధవారం డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు నిర్మల్ డిఎం పండరీ తెలిపారు నిర్మల్ డిపో పరిధిలోని ఆయా రూట్‌లో బస్ సర్వీసులు ప్రయాణికులకు సదుపాయాలు సూచనలు సలహాలు బస్సు సర్వీసుల పునరుద్ధరణ తదితర అంశాలపై ప్రజలు ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదిస్తే సమాధానాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. డయల్ యువర్ డీఎం నేరుగా డిపోమేనేజర్‌తో మాట్లాడవచ్చని ఆయన పేర్కొన్నారు. 05.11.2025 రోజు ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు 9959226003లో మాట్లాడాలని ఆయన తెలిపారు.

## పాత పద్ధతిలో సీసీఐ పత్తి కొనుగోలు చేయాలి



**ఆసిఫాబాద్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
పత్తి కొనుగోలులో సీసీఐ విధించిన కొత్త నిబంధనలపై రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ కుమార్ అన్నారు. సీసీఐ ద్వారా ఎకరాకు కేవలం ఏడు క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేసే నిబంధనను వెంటనే రద్దు చేసి, గతంలా ఎకరాకు 12 క్వింటాళ్లు కొనుగోలు చేయాలని బీసీ యువజన సంఘం నాయకులతో కలిసి మంగళవారం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆవిడపు ప్రణయ్ మాట్లాడుతూ రైతులు ఆరు నెలల కష్టానికి ప్రతిఫలంగా పండించిన పత్తిని ప్రకృతి వైపరీత్యాలు ఒకవైపు, సీసీఐ పరిమితి నిబంధనలు మరోవైపు ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. గతంలో ఎకరాకు 12 క్వింటాళ్లు చొప్పున కొనుగోలు చేయగా, ఇప్పుడు ఏడు క్వింటాళ్లకే పరిమితం చేయడం వల్ల రైతులు క్వింటాలకు రూ.2000 వరకు నష్టపోయే పరిస్థితి ఏర్పడింది అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నాయకులు మెంగ్రే ఆకాష్, మేకర్తి అరుణ్, పిప్పిరి సమ్మన్నా, దాడి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ఆసిఫాబాద్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన 26 చెక్కులను ఎమ్మెల్యే కోవ లక్ష్మి మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు. అనారోగ్యం, ప్రమాదాలు లేదా అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ నిధి ఎంతో ఉపయోగకరంగా మారిందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయ సాధనకు పోరాటం

**నిర్మల్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంలో శాస్త్రీయ నగర్, భగత్ సింగ్ భవన్‌లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆఫీసులో మంగళవారం అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. అమరవీరులకు సంతాపం తెలిపిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కె.రాజన్న మాట్లాడుతూ... దేశంలో సిపిఐ ఎంఎల్ కమ్యూనిస్టు పార్టీ ప్రజా సమస్యల పోరాటానికి 100 ఏళ్లుగా పోరాటం చేస్తుందని తెలిపారు. దేశం ఎదుర్కొంటున్న నిరుద్యోగాన్ని పేదరికాన్ని పారదోలడానికి ముందుకు రావాలని సాగు రంగం సమస్యల పరిష్కారం కోసం అమరవీరుల త్యాగాలను స్మరించుకొని ముందుకు పోవాలని పోరాడాలని ఈ దోపిడీ సమాజాన్ని తొలగించి ప్రజారాజ్యాన్ని సాధించుకోవాలని అందుకోసం మన విప్లవ వీరుల త్యాగాలు స్మరించుకుంటూ ముందుకు పోవాలని సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి రాజన్న విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముందు అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.



# సీఎంఆర్ లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల, అక్టోబర్ 22 (ప్రభాత సమాచారం)**
2024- 25 సంవత్సరం ఖరీఫ్, రబీ లకు సంబంధించి జిల్లాలోని రైస్ మిల్లులకు కేటాయించిన సి.ఎం.ఆర్. డెలివరీ లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు, రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024- 25 సంవత్సరం ఖరీఫ్, రబీ లకు సంబంధించి జిల్లాలోని రైస్ మిల్లులకు కేటాయించిన సి.ఎం. ఆర్. డెలివరీ లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు, రైస్ మిల్లర్ల నిర్వాహకుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. కేటాయించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేసుకుని 2025- 26 సంవత్సరం ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొరకు బ్యాంక్ గ్యారంటీలు, ఒప్పందాలు సమర్పించాలని తెలిపారు. లక్ష్యాలు పూర్తి చేయని డిఫాల్టర్ రైస్ మిల్లులకు ధాన్యం కేటాయించడం జరగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.




# 'పోలీస్ అక్క' కార్యక్రమానికి శ్రీకారం

- లాంఛనంగా ప్రారంభించిన ఎస్పీ అఖిల్ మహాజన్
- షీ టీంతో సంయుక్తంగా పోలీసు అక్క కార్యక్రమం






**ఆదిలాబాద్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
పాఠశాల విద్యార్థులకు జిల్లా పోలీస్ వ్యవస్థ మరింత చెరువు కావడానికి జిల్లాలో మొట్టమొదటిసారిగా "పోలీస్ అక్క" అనే కార్యక్రమానికి ఎస్పీ అఖిల్ మహాజన్ శ్రీకారం చుట్టారు. ఈ మహోత్తర కార్యక్రమాన్ని మంగళవారం పట్టణం లోని సాంఘిక సంక్షేమ కళాశాల, పాఠశాలలో 250 మంది విద్యార్థినిల సమక్షంలో ఎస్పీ లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా ఎస్పీకి విద్యార్థినులు ఘనంగా స్వాగతం పలికారు. ఎస్పీ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోలీస్ అక్క పేరుతో ప్రతి పోలీస్ స్టేషన్ కు చెందిన ఒక మహిళ పోలీసు కానిస్టేబుల్ తో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు, మహిళల పట్ల విద్యార్థినుల పట్ల జరిగే నేరాలపై అవగాహనను కల్పించనున్నారు. పాఠశాల బాలురకు, బాలికల పట్ల ప్రవర్తించవలసిన తీరును వివరించనన్నారు. జిల్లాలోని ప్రతి ఒక్క పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌కు సంబంధించినటువంటి మహిళా పోలీసు వారానికి రెండు,మూడు రోజులు పలు పాఠశాలలను సందర్శించి వారితో సమావేశం నిర్వహించి వారికి అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారు. అదేవిధంగా గ్రామాలను సైతం సందర్శిస్తూ మహిళలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ముఖ్యంగా జిల్లాలో మొట్టమొదటిసారిగా ప్రారంభించిన ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం విద్యార్థుల తమ జీవితంలో వారి పట్ల జరిగిన అన్యాయాలను అఘాయిత్యాలను ధైర్యంగా జిల్లా పోలీసుల కు సమాచారం అందించాలని వారిలో ధైర్యసాహసాలను పెంపొందించడానికి తమ వంతు ప్రయత్నంగా ఈ కార్యక్రమం కొనసాగనుందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యార్థులకు జరిగిన అన్యాయాలు మరుగున పడకుండా ఇతరులకు అదే రీతిలో అన్యాయాలు జరగకుండా అడ్డుకోవడానికి జిల్లా పోలీసు యంత్రాంగం పోలీసు అక్క పేరుతో విద్యార్థులకు దగ్గరై ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై, రోడ్లపై ఆకతాయిల వేధింపులపై, బాల్యవివాహాలపై, సోషల్ మీడియా వేధింపులపై, ఫేక్ సోషల్ మీడియా ద్వారా విద్యార్థులకు ఇబ్బందులు కలిగించడం, ప్రేమ పేరుతో వేధింపులు, ఫోటోలను వీడియోలను తీసుకొని వాటి ద్వారా బ్లాక్మెయిలింగ్కు పాల్పడడం లాంటి వాటిని ధైర్యంగా జిల్లా పోలీసుల దృష్టికి తీసుకురావాలని వారి పేర్లను బయటకు రాకుండా సరైన న్యాయం చేసే దిశగా జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. అదేవిధంగా విద్యార్థినిలకు జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా చేయవలసిన కృషి పట్ల అదేవిధంగా విజయానికి కావలసినటువంటి పట్టుదల, క్రమశిక్షణ సమయపాలన ఇలాంటి అంశాలపై వివరణ, ముఖ్యంగా మహిళలు తమ రక్షణకై తమ భద్రతకై తీసుకోవాల్సిన అంశాలు వివరించనన్నట్లు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా జిల్లా షీ టీం బృందాలను లేదా డయల్ 100 ద్వారా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. షీ టీం కు సంప్రదించాలంటే 8712659953 నెంబర్‌కు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. పోలీస్ స్టేషన్ కు రాకుండా కేవలం సమాచారం ద్వారా తమ సమస్యలను పరిష్కరించే దిశగా పోలీసులు సరికొత్త నూతన విధానాలను అవలంబిస్తున్నట్లు మహిళలకు విద్యార్థులకు పూర్తి సహాయం అందిస్తూ జిల్లా పోలీసు యంత్రాంగం అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఉట్నూర్ కాజల్ సింగ్, డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ లలిత కుమారి, పట్టణ సీఐలు స్వామి, బీ.సునీల్ కుమార్, కే.ప్రభాకర్, నాగరాజు, ప్రణయ్ కుమార్, ప్రేమ్ కుమార్, అంజమ్మ, పోలీసు అక్క కార్యక్రమంలో కానిస్టేబుళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# పరిశ్రమల ఏర్పాటుకు ఉద్యం రిజిస్ట్రేషన్ తోడ్పాటు

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాద్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
పరిశ్రమల ఏర్పాటుకు ఉద్యం రిజిస్ట్రేషన్ తోడ్పడుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లోని ఎస్సీ స్టడీ సర్కిల్‌లో ఉద్యం రిజిస్ట్రేషన్‌పై ఒక రోజు అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని లబ్ధిదారులకు పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలపై ప్రజలందరూ అవగాహన పెంచుకుంటేనే సమాజంలో ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. పరిశ్రమల స్థాపనతో స్వయం ఉపాధి మాత్రమే కాకుండా మరికొంతమందికి ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చని తెలిపారు. రుణాల మంజూరు ప్రక్రియలో ఇబ్బందులు రాకుండా అవసరమైన ధ్రువపత్రాలను సమగ్రంగా జతపరచడం ఎంతో అవసరమని సూచించారు. ఇప్పటికే జిల్లాలో డ్వాక్రా రుణాలను సద్వినియోగం చేసుకుంటూ యువత సెంటరింగ్, సిమెంట్ బ్రిక్స్ తయారీ, టెంట్ హౌస్, బ్యూటీ పార్లర్ వంటి వ్యాపారాలను ప్రారంభించి లబ్ధి పొందుతున్నారన్నారు. ఇలాంటి వ్యాపారాలను మరింత విస్తరించేందుకు ప్రభుత్వం పలు రకాల ప్రోత్సాహక పథకాలను అందుబాటులో ఉంచిందని వివరించారు. కార్యక్రమంలో పరిశ్రమల స్థాపన, రుణాల దరఖాస్తు విధానం, యూడియామ్ రిజిస్ట్రేషన్, ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారీ వంటి అంశాలపై అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పద్మభూషణ్ రాజు, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఉత్పల్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోహర్, మైనార్టీ సంక్షేమ అధికారి ఖలీం, వివిధ శాఖల అధికారులు, వ్యాపారులు, లబ్ధిదారులు, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.






# ఆకట్టుకున్న ఆర్ఎస్ఎస్ కవాతు

**నిర్మల్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
దేశ సంస్కృతి, సంప్రదాయాలను రక్షించడంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్మల్ నగర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పథ సంచలనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్వయం సేవకులు ఎన్నో విపత్తుల్లో స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీ నగేష్, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, మాజీ ఎమ్మెల్యే ఇంద్రకరణ్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు సత్యనారాయణ గౌడ్, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలతో కలిసి ప్రత్యేక డ్రెస్ వేసుకొని మంచిర్యాల చౌరస్తా నుండి ఎన్టీఆర్ స్టేడియం వరకు కాలినడకన ర్యాలీలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో చేరిన న్యాయవాదులు

**ఆసిఫాబాద్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్‌కు చెందిన న్యాయవాదులు ప్రత్యూష, అనిత, నిఖిల్‌లు మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కోవ లక్ష్మి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్ఎస్ పది ఏళ్లలో చేపట్టిన అభివృద్ధి, ప్రజల గుండెల్లో నిలిచిపోయిందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు ప్రజల పక్షాన ఉంటుందని తెలిపారు.



# రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

**ఆసిఫాబాద్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల నిరవధిక బంద్‌కు పిడిఎస్యు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి మాట్లాడుతూ విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు రూ. 8800 కోట్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి పెందూర్ నితిన్, నాయకులు జాడి వంశీ, షేక్ సమీర్, దుర్గం లక్ష్మణ్, జగజంపుల తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి : కలెక్టర్‌కు బిల్డర్స్ అసోసియేషన్ వినతి



**ఆదిలాబాద్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ శాఖల్లో చేపట్టిన పనులకు సంబంధించి బిల్లులు ఏండ్లుగా పేరుకుపోతున్నాయని బిల్లులు మంజూరు చేయకుంటే పనులు చేయలేమని బిల్డర్స్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా తో పాటు పంచాయతీ రాజ్ ఎస్ఈ జాదవ్ ప్రకాష్ కు వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి జిల్లాలో అన్ని శాఖలతో కలిపి దాదాపు రూ. 2 వేల కోట్ల బిల్లులు పెండింగ్లో ఉన్నాయన్నారు. బిల్లులు రాకపోవడం మూలంగా ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నామని మిగిలిన పనులు చేయలేని పరిస్థితి ఉందని వివరించారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరారు. ఇందులో అసోసియేషన్ అధ్యక్షుడు ఏం. రామారావు,నాయకులు గుట్ట నవీన్,ఎస్. కృష్ణారావు, గాజుల సదానంద్,లింగా రెడ్డి తదితరులు ఉన్నారు.

# నవంబర్ 15లోగా ఉపకారవేతనాల ప్రాసెసింగ్ పూర్తి చేయాలి

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఉపకారవేతనాల విడుదల ప్రక్రియను ఈ నెల 15లోగా పూర్తిచేసి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ లాగిన్‌కు పంపించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 2023-24, 2024-25, 202526 విద్యా సంవత్సరాలకు సంబంధించిన పోస్ట్, ప్రీ-మెట్రిక్ ఉపకార వేతనాల పురోగతిని సమీక్షిస్తూ కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డిసెంబర్ 31 తర్వాత లావాదేవీలు నిలిచిపోతాయని, ఈ లోపు విద్యార్థుల వివరాలు ఈ-పాస్ లాగిన్‌లో నమోదు చేయకపోతే సంబంధిత ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రతి విద్యార్థి బ్యాంకు ఖాతా ఆధార్‌తో సీడ్ చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఈ సంవత్సరం నుంచి ప్రైవేట్ పాఠశాలల్లో 9వ, 10వ తరగతులు చదువుతున్న విద్యార్థులకు కూడా ఉపకార వేతనాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. వారి కుటుంబ వార్షిక ఆదాయం రూ.2.50 లక్షలను మించరాదని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 4,900 మంది విద్యార్థులు అర్హులుగా గుర్తించడం జరిగిందని, వారిని వెంటనే ఈ-పాస్ లాగిన్‌లో నమోదు చేయాలని మండల విద్యాధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, ఎస్సీ సంక్షేమ అధికారి సునీత, జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి గణేష్ జాదవ్, రాజేష్ పాల్గొన్నారు.



## అభివృద్ధి, సంక్షేమానికి
## ప్రతి ఒక్కరూ సహకరించాలి

**నార్నూర్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
మండల అభివృద్ధికి కృషి చేస్తానని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో పుల్లారావు అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవోను బీఆర్ఎస్ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందుబాటులో ఉంటూ మండల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలు, సంక్షేమ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డీఎల్పీవో ప్రభాకర్, ఈజీఎస్ ఏపీవో రాథోడ్ సురేందర్, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నాగోరావ్, సర్పంచుల సంఘం మాజీ మండల అధ్యక్షుడు ఉర్వేత రూప్ దేవ్, మాజీ సర్పంచ్ మడావి రూప్ దేవ్, నాయకులు రాథోడ్ సుభాష్, చౌహాన్ యశ్వంత్ రావ్ తదితరులున్నారు.

## శతజయంతి వేడుకలను
## విజయవంతం చేయండి



**ఆసిఫాబాద్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
సీపీఐ పార్టీ శతజయంతి వేడుకలను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కళావేన శంకర్, జిల్లా కార్యదర్శి సాయి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం గోలేటిలోని సీపీఐ కార్యాలయంలో శతజయంతి కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పోరాడిన పార్టీ సీపీఐఅని అన్నారు.

## క్షేత్ర పర్యటనతో
## విద్యా ప్రమాణాలు మెరుగు

**ఆసిఫాబాద్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని ఇండియన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు విద్యా ప్రయోజనాల కోసం వివిధ ప్రాంతాలలో క్షేత్ర పర్యటన చేశారు. జిల్లా కేంద్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలను పరిచయం చేశారు. విద్యార్థులు జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రిలోని రక్తనిధి కేంద్రం, జిల్లా అగ్నిమాపక కేంద్రం, కూరగాయల మార్కెట్‌ను సందర్శించారు. విద్యార్థులు ఈ శాఖల కార్యకలాపాలను ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా ప్రభుత్వ వ్యవస్థలపై అవగాహన కల్పించేందుకే క్షేత్ర పర్యటన చేపట్టినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులను కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, ఎస్పీ కాంతిలాల్ సన్మానించి, పిల్లలతో మాట్లాడారు. కృషి, క్రమశిక్షణతో చదువుకుంటే భవిష్యత్తులో మంచి అధికారులు కావచ్చని సూచించారు.



# వరద నష్ట ప్రభావిత ప్రాంతాల్లో మరమ్మత్తులు పూర్తి చేయాలి

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**





**నిర్మల్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
వర్షాకాలం భారీ వర్షాలు కురిసి వరదలు సంభవించినప్పుడు జిల్లాలోని వివిధ ప్రాంతాలలో జరిగిన నష్టానికి సంబంధించి నివారణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయం త్రం కలెక్టరేట్లోని తన ఛాంబర్‌లో వివిధ విభాగాల ఇంజనీరింగ్ శాఖల అధికారులతో వరద నష్ట నివారణ చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో చేపట్టిన వరద నష్ట నివారణ పనులకు సంబంధించి వివరాలను ఆయా అధికారులను అడిగి తెలుసుకున్నారు. చేపట్టిన పనులను నిర్ణిత సమయంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులకు సంబంధించి సమాచారాన్ని అధికారులు కలెక్టర్ కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. చేపట్టిన పనులన్నింటినీ నిర్ణీత గడువులోగా నాణ్యవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ విభాగాల ఇంజనీరింగ్ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో..
## కార్తీక మాస గంగాహారతి

**ఆసిఫాబాద్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
పవిత్ర కార్తీక మాసం వైకుంఠ చతుర్దశిని పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని పెద్ద వాగులో మహిళలు గంగాహారతిని ఇచ్చిన దీపాలను వెలిగించారు. ఆలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. పంచపర్వాల సందర్భంగా ఉదయం నాలుగు గంటల నుంచి స్థానిక పెద్దవాగులో భక్తులు స్నానాలు ఆచరించారు. ఉపవాస దీక్షలు, దీపదా నాలు, తులసీ వివాహాలతో పట్టణంలో పండగ వాతావరణాన్ని సంతరించుకుంది. పెద్దవాగులో సాయంత్రం గంగాహారతి ఇచ్చి దీపాలను వదిలారు. ఆలయాలను దీపాలతో అలంకరించారు. బ్రాహ్మణవాడ కేశవనాథ ఆలయం, శివకేశవ ఆలయాల్లో కాగడహారతులతో పట్టణంలో భజనలు చేసుకుంటూ నగరసంకీర్తన చేపట్టారు. కార్తీక మాసం కావడంతో పండరినాథ నవరాత్రులను పురస్కరించుకుని పలువురు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మండల కేంద్రంలో కార్తీకమాసం సంద ర్భంగా మంగళవారం తులసీ వివాహం ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచే మహిళలు మంగహారతులు పట్టి పసుపు కుంకుమలతో తులసి మంటపాన్ని సుందరంగా అలంకరించారు. సాయంత్రం పుణ్యకాలంలో పూజారుల మంత్రోచ్చారణల మధ్య తులసి అమ్మవారికి శాలిగ్రామ స్వామివారిని కలిపి వివాహ మహోత్సవం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని హారతులు పట్టి ప్రసాదం స్వీకరించారు. తులసి వివాహం అనంతరం కార్తీ దీపోత్సవం నిర్వహించి దీపాలు వెలిగించారు. కార్యక్రమంలో గ్రామ పటేల్ ఆత్రం ఆనంద్‌రావు, దేవరి ఆత్రం గంగారాం, కనక యశ్వంత్‌రావు, కనక ఆనంద్‌కుమార్, గోడం అమృత్‌రావు, కనక శ్యాంరావు, కనక వెంకటేశ్వర్, గోడం తూకారాం, కనక అనిల్‌కుమార్ పాల్గొన్నారు. బెజ్జూరు మండల కేంద్రంలోని శివాలయంలో మహిళలు బిల్వ అర్చన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివుడికి బిల్వ పత్రాలతో ప్రత్యేక పూ జలు నిర్వహించారు. అనంతరం వైకుంఠ దీపాలను వెలిగించారు.

# రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి

**కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



**ఆసిఫాబాద్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
రైతులకు ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్‌తో కలిసి జిల్లా వ్యవసాయ, మార్కెటింగ్, రవాణా, అగ్నిమాపక, పోలీసు శాఖల అధికారులు, సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమాన్యలతో పత్తి కొనుగోలు, జిన్నింగ్ మిల్లులలో ఏర్పాట్లు, కపాస్ కిసాన్ మొబైల్ యాప్ నిర్వహణ, రైతులకు అవగాహన, జిన్నింగ్ మిల్లులో రక్షణ చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2025-26 సీజన్ పత్తి కొనుగోలుకు జిన్నింగ్ మిల్లుల యజమానులు, సీసీఐ, మార్కెటింగ్ అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో ఈ సీజన్‌లో 3.30 లక్షల ఎకరాల్లో పత్తి సాగయిందని చెప్పారు. 38 లక్షల క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. ఆ దిశగా కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పత్తికి మద్దతు ధర రూ.8,110 నిర్ణయించారని అన్నారు. జిల్లాలో 24 జిన్నింగ్ మిల్లుల ద్వారా సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని సకాలంలో కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చే విధంగా మొబైల్ యాప్ వినియోగంపై వ్యవసాయాధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అవగాహన కలిపంచాలని సూచించారు. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ప్రతి జిన్నింగ్ మిల్లులో తనిఖీలు నిర్వహించి రక్షణ పరమైన ఏర్పాట్లు పరిశీలించాలని, మిల్లు నిర్వాహకులకు తగు సూచనలు చేయాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ జాస్తిన్ జోల్, మార్కెటింగ్ అధికారి ఆశ్వక్ అహ్మద్, రవాణా శాఖ అధికారి రాంచందర్, సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.



## రోగులకు సేవాభావంతో వైద్యసేవలు అందించాలి

ఆదిలాబాద్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)
రోగులకు సేవాభావంతో వైద్యం అందిస్తేనే మంచి వైద్యులుగా రాణించగలుగుతారని రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ సూచించారు. 2025-26 విద్యా సంవత్సరానికి రిమ్స్ కొత్తగా చేరిన వైద్య విద్యార్థులకు మంగళవారం 'వైట్‌కోట్' కార్యక్రమాన్ని ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలు పాటిస్తూ గురువులను, పెద్దలను గౌరవించడం నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఖోఖో పోటీలు ప్రారంభం



భీమారం, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)
మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలో మంగళవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అండర్-14, 17 ఖోఖో పోటీలను డీఈవో యాదయ్య ప్రారంభించారు. పోటీల్లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 160 జట్లు పాల్గొంటున్నాయి. కార్యక్రమానికి ఎస్జిఎఫ్ సెక్రటరీ యాకుబ్, ఆర్గనైజేషన్ కన్వీనర్ చేకూర్తి సరోజన, తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో మధుసూదన్, ఎస్సై శ్వేత, మారయ్య పాల్గొన్నారు

## రాజీమార్గమే రాజమార్గం




జన్నారం, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)
లక్సెట్టిపేట సివిల్ కోర్టు ఆవరణలో నిర్వహించే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష సూచించారు. తెలంగాణ లీగల్ సర్వీసెస్ రాష్ట్ర, జిల్లా అథారిటీల ఆదేశాల మేరకు 15న కోర్టు ఆవరణలో లోక్ అదాలత్ ఉంటుందన్నారు. నవంబర్ 15 లోపు కేసులు ఉండి రాజీ కుదుర్చుకుంటే లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారం అవుతాయని, ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఎస్సై సూచించారు.

## జన్నారంలో భారీగా ట్రాఫిక్ జామ్

జన్నారం, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)
జన్నారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ట్రాఫిక్ జామ్ ఏర్పడడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. ప్రతి మంగళవారం జన్నారంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా వార సంత జరుగుతుంది. అయితే సంతలో ప్రజల రద్దీ ఎక్కువగా ఉండటం, వాహనాలు ఒకేసారి రావడంతో రహదారిపై ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో ధర్మారం చౌరస్తా, అంగడి బజార్, కవ్వాల్ చౌరస్తా ప్రాంతాలలో వాహనాలు నిలిచిపోయాయి.

# కోలిండియా స్థాయిలో సింగరేణి ఖ్యాతిని చాటాలి

### మందమర్రి ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ



మందమర్రి, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)
సింగరేణి కళాకారులు, క్రీడాకారులు కోలిండియా స్థాయిలో జరిగే క్రీడా పోటీల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి, దేశవ్యాప్తంగా సింగరేణి ఖ్యాతిని చాటాలని ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ కోరారు. పట్టణంలోని సీఈఆర్ క్లబ్ లో మంగళవారం వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్(డబ్ల్యుపిఎస్ అండ్ జిఏ) ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న సింగరేణి స్థాయి సాంస్కృతిక పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, సింగరేణి అధికారులు, యూనియన్ ప్రతినిధులతో కలిసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా జ్యోతి ప్రజ్వల చేసి, అనంతరం నటరాజ పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం కార్మికుల ఉద్యోగుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తూ, ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందని వివరించారు. ఉద్యోగుల ఆరోగ్య విషయంలో, శారీరక, మానసిక ఉల్లాసం కొరకు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. సింగరేణి ఏరియాలైన మణుగూరు నుండి గోలేటి ఏరియాల వరకు కంపెనీ లెవెల్ సాంస్కృతిక పోటీలు ఏరియాలో నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. కళాకారులందరూ తమ ప్రతిభ ప్రావీణ్యాలను కనబరిచి, బహుమతులు సాధించి, వారి ఏరియాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. గెలుపొందిన కళాకారులు కోల్ ఇండియా పోటీల్లో పాల్గొని, సింగరేణికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటయుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారా యణ, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా క్రీడల గౌరవ కార్యదర్శి, సీనియర్ పిఓ ఎం కార్తీక్, ఏరియాల క్రీడా సూపర్వైజర్లు డి జాన్ వెస్లీ, సిహెచ్ అశోక్, ఎం నరేందర్ రెడ్డి, పరస శ్రీనివాస్, హెచ్ రమేష్, ఏరియా క్రీడల సంయుక్త కార్యదర్శి శివకృష్ణ, అన్ని ఏరియాల కల్చరల్ కోఆర్డినేటర్లు, కళాకారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు అడిగితే విజిలెన్స్ దాడులా?




మంచిర్యాల, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)
విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించాలని అడిగితే ప్రభుత్వం విజిలెన్స్ దాడులు చేస్తుందని పీడీఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. శ్రీకాంత్ అన్నారు. తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న 10 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పీడీఎస్‌యూ కార్యాలయంలో మంగళవారం విద్యార్థి సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ళ ఫీజు రియంబర్స్ మెంట్ చెల్లించకుండా కాలేజీ మేనేజ్ మెంట్, విద్యార్థులను ఆగం చేసిందని విమర్శించారు. ఫీజు రియంబర్స్మెంట్‌కు బ్రాండ్ అంబాసిడర్ అయిన కాంగ్రెస్ కూడా బకాయిలు చెల్లించకుండా వారి జీవితాలతో ఆడుకుంటుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో పదివేల కోట్లు ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు ఉండగా 15 లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేసీఆర్ చెల్లని చెక్కులు ఇచ్చి పరువు తీయగా.. సీఎం రేవంత్ రెడ్డి టోకెన్లు ఇచ్చి పైసలు ఇవ్వట్లేదని మండిపడ్డారు. అందాల పోటీలకు డబ్బులు ఉన్నాయి కానీ పేద విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం దగ్గర పైసలు లేవా అని నిలదీశారు. తక్షణమే ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలన్నారు. ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు అడిగితే విజిలెన్స్ దాడులు చేయడం సిగ్గుచేటు అన్నారు. కళాశాలల నిరవధిక బంద్‌కు పీడీఎస్‌యు సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేయని యెడల పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలోని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షుడు పి. సికిందర్, జిల్లా నాయకులు కే. కార్తీక్, అంజి, అంజి పటేల్ తదితరులు పాల్గొన్నారు.


## వైకుంఠ చతుర్దశి పూజలు



భీమిని, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)
మంచిర్యాల జిల్లా భీమిని మండల కేంద్రంలోని అభయాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో వైకుంఠ చతుర్దశి పురస్కరించుకొని మహిళలు దీపాలంకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సహస్రదీపాలంకరణలో భాగంగా ఆలయంలో దీపాలను వెలిగించి శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆలయ పూజారి సంఘర్ష రాజేశ్వరరావు ఆధ్వర్యంలో గణపతి పూజ అభిషేకం బిల్వ దళాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున భగవాన్ నామస్మరణలు పాల్గొన్నారు. ఆశ్వీజ శుద్ధ పౌర్ణమి నుండి కార్తీక పౌర్ణమి వరకు గ్రామంలో నగర సంకీర్తన కార్యక్రమాన్ని గత 40 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా వైకుంఠ చతుర్దశి పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంఘర్ష రవీందర్రావు సంఘర్ సుదర్శన్ రావు, సంతోష్ కుమార్, ప్రభాకర్ గౌడ్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలు ధరించి మున్సిపల్ సిబ్బంది నిరసన

బెల్లంపల్లి, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)
బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట కమిషనర్ సిబ్బందితో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి మంగళవారం నిరసన తెలిపారు. కమిషనర్ రమేష్ మాట్లాడుతూ.. నవీన్ అనే వ్యక్తి ఛాంబర్లోకి వచ్చి అహంకారంగా ప్రవర్తించాడని ఆరోపించారు. నేను లాయర్‌ను మా సీవీఎన్ స్కూల్ కాంపౌండ్ వాల్ కూలగొట్టడానికి మీరు ఎవరూ అంటూ దురుసుగా ప్రవర్తించాడన్నారు. ఈ దుర్ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.




## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### ఖానాపూర్ అడిషనల్ ఎస్పీ జ్యోతి మణి




ఖానాపూర్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)
ప్రస్తుత పరిస్థితుల్లో యువత చాలా జాగ్రత్తగా ఉండాలని, యువత సన్మార్గం ఎంచుకొని ముందుకుసాగాలని ఖానాపూర్ అడిషనల్ ఎస్పీ దూటా జ్యోతిమని అన్నారు. మంగళవారం ఖానాపూర్ మున్సిపాలిటీలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ నేడు భారతదేశ భయంకర పరిస్థితులు ఎదుర్కొంటుందని దేశం యొక్క ఉన్నతి అస్తిత్వాన్ని నాశనం చేయడానికి యువతకు చెడు అలవాట్లు చేసి వారికి డ్రగ్స్‌ని అలవాటు చేస్తున్నారు. యువతను మత్తు వైపు నడిపించి వారిని ఎటువంటి పనులు చేయకుండా బలహీనులుగా చేస్తున్నారు. ఇప్పటికే దేశంలో 6.5 కోట్ల మంది యువత డ్రగ్స్ కి బానిసగా మారారని ఇప్పటికైనా యువత చెడు మార్గం వైపు కాకుండా మంచి మార్గం వైపు వెళ్లాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మహాజన్ జితేందర్, దర్శనాల రాకేష్, కాషవేణి ప్రణయ్, తంగళ్ళపల్లి రాజశేఖర్, జోగు లోకేష్, ఆడిపో మధుకర్, సంజయ్, రోహిత్, తదితరులున్నారు.

## పట్టుబడిన వాహనాలకు 6న వేలం పాట



నిర్మల్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)
నిర్మల్ జిల్లాలోని ఎక్సైజ్ శాఖ పరిధిలో పట్టుబడ్డ వాహనాలకు ఈనెల 6న వేలంపాట నిర్వ హిస్తున్నట్లు ఎక్సైజ్ సూపరింటెంట్ అబ్దుల్ రజాక్ రంగస్వామి తెలిపారు. మొత్తం 25 వాహనాలు సిద్ధంగా ఉన్నాయని వేలం పాటలో పాల్గొనేవారు ప్రభుత్వం నిర్దేశించిన రుసుం ఫీజు చెల్లించి వేలంపాటలో పాల్గొనాలన్నారు.



## పాఠశాలలో బిర్సా ముండా జయంతి

**నిర్మల్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆశ్రమ గిరిజన పాఠశాలలో మంగళవారం గిరిజన నాయకుడు బిర్సా ముండా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గిరిజనుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివాజీ రాజమౌళి ఉపాధ్యాయులు రమేష్ గజ్జరం తుకారం తదితరులు పాల్గొన్నారు.

## కోటపల్లిలో అమ్మకు అక్షరమాల



**కోటపల్లి, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా అమ్మకు అక్షరమాల కార్యక్రమాన్ని విజయవంతంగా అమలుకు చేసేందుకు కోటపల్లి మండలంలోని ప్రతి గ్రామంలోని ఇద్దరు ఓబీలు, ఒక వీఓఏ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి అజ్మీర పురుషోత్తం హాజరై, ఈ కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా మొదటి విడతలో భాగంగా కోటపల్లి మండలంలో 2559 మంది నిరక్షరాస్యులను గుర్తించి వారికి చదువు చదువు నేర్పించుట కొరకు 219 మంది వాలంటీర్ టీచర్స్‌ను గుర్తించి ఉల్లాస్‌ఆప్‌లో నమోదు చేయడం జరిగిందని, నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేసే ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి, ప్రతి గ్రామ సంఘం నుండి ఇద్దరు ఓబీలకు, వీఓఏలకు రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన సీఆర్‌పీలచే శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ స్థాయిలో ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. శిక్షణ కార్యక్రమానికి హాజరైన ఓబీ, వీఓఏలు తమ గ్రామాలలో వాలంటీర్లను, నిరక్షరాస్యులను సమన్వయ పరిచి అక్షర కేంద్రాల ద్వారా వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని అంకితభావంతో అందరూ కలిసి విజయవంతం చేసి జిల్లాను ప్రథమ స్థానంలో నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి ఎంఈవో మొగిలి, ఏపీఎం ఉమారాణి, సెర్ప్ నుండి వచ్చిన తిరుమల, అమీనా, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## పాఠాలు అర్థమయ్యేలా బోధించాలి

**లక్షెట్టిపేట, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠాలు అర్థమయ్యేలా బోధించాలని లక్షెట్టిపేట మండల ఎంఈవో శైలజ సూచించారు. మంగళవారం లక్షెట్టిపేట పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆమె సందర్శించారు. సందర్భంగా ఉపాధ్యాయులకు ఆమె సూచనలు చేశారు. అనంతరం ఉపాధ్యాయుల బోధన, విద్యార్థుల గ్రహణ శక్తి సామర్థ్యాలను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం దీన తదితరులున్నారు.

# ప్రమాదాల నివారణను బాధ్యతగా తీసుకుందాం



- వేగం వద్దు.. ప్రాణం ముద్దు
- ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి
- మంచిర్యాల డీసీపీ భాస్కర్

**లక్షెట్టిపేట, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
వాహనదారులందరికి వేగం వద్దు ప్రాణం ముద్దు అని డీసీపీ భాస్కర్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్ ఫంక్షన్ హాల్లో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత అవగాహన సదస్సుకు ముఖ్య అతిదిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా డిసిపి భాస్కర్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల్లో చాలా కుంటుంబాలు రోడ్డున పడ్డాయని, జిల్లాలో ఇప్పటికి 142 రోడ్డు ప్రమాదాలు జరిగాయన్నారు. వాహనదారులు నిభంధనలు పాటించాల న్నారు. ప్రతి ఒక్క వాహనానికి దృవీకరణ పత్రాలు, లైసెన్సు, ఇన్సురెన్స్ కలిగి ఉండాలన్నారు. కొన్ని రోడ్డు ప్రమాదాల సంఘటనలు చూసి నేను స్వయంగా కొన్ని పాటలు రాశానని తెలిపారు. చందామామ కన్న చక్కని మొహం నీది కొడుకా నన్నెలా విడిచిపోయావురా కొడుకా, రామ సక్కని కొడుకా నీవు డ్రగ్స్‌కు ఎలా బానిసయ్యావురా అని పాటు వ్రాసి వాటి ద్వారా సోషల్ మీడియా ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. యువత వ్యసనాలను బానిస కావద్దని భవిష్యత్తును వృధా చేసుకోవద్దని తెలిపారు. అతివేగంగా మద్యం సేవించి వాహనాలను నడుతున్నారని అనుమతులు లేని వాహనాలను కొనుగోలు చేసి నడుపుతున్నారని ఇలాంటి వారిపై కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. గ్రామాలలో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేశామని వారి చేత కొన్ని ప్రమాదాలను నివారించేందకు చర్యలు తీసుకుంటున్నామాన్నారు. అనంతరం గ్రామ కమిటీ సభ్యులచే ప్రతిజ్ఞ చేపించారు. శివ సాయి గణేష్ సేవా సమితి ఆధ్వర్యంలో అందిజేసిన హెల్మట్లను పలువురికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపి ప్రకాష్, సీఐ రమణ మూర్తి, ఎస్సై సురేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

**సింగరేణి ఏరియా జయం రాధాకృష్ణ**

**మందమర్రి, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
ప్రతీ ఒక్కరు తమవంతు బాధ్యతగా ఒక్కో మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ కోరారు. పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయం ఆవరణలో సింగరేణి విద్యార్థులతో కలిసి మంగళవారం వివిధ రకాల పూల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళి మనుగడ మొక్కల మీద ఆధారపడి ఉంటుందని ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంతో పాటు వాటిని పరిరక్షించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి జా, డీజీఎం



ఈడీఎం దూప్ సింగ్, డీజీఎం ఎఫ్అండ్ఏ ఆర్విఎస్ఆర్కె ప్రసాద్, సివిల్ ఎస్ఈ రాము, ఫారెస్ట్ అధికారి నవీన్ కుమార్, పర్యావరణాధికారి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.



## దేవాలయాల వద్ద బందోబస్తు

**నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల**

**నిర్మల్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాలోని వివిధ దేవాలయాల వద్ద కార్తీక పౌర్ణమి వేడుక సందర్భంగా బందోబస్తు నిర్వహిస్తున్నట్టు జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. ప్రధానంగా బాసర సరస్వతి దేవి ఆలయం, తానూర్ లోని విఠలేశ్వర స్వామి ఆలయం, కదిలి పాపహరేశ్వర ఆలయం, నిర్మల్ పట్టణంలోని నగరేశ్వర స్వామి ఆలయం, దేవరకోట దేవస్థానం, వెంకటాపూర్ లోని మహదేవ ఆలయం, శివకోటి మందిరాలు వంటి ప్రధాన దేవాలయాలలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని ఎస్పీ తెలిపారు. ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈ ఆలయాలకు వెయ్యికి పైగా భక్తులు విచ్చేస్తారని, అందువల్ల పోలీస్ శాఖ ముందస్తు చర్యలు తీసుకొని పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, పార్కింగ్ సదుపాయాలు, మహిళల భద్రతకు ప్రత్యేక సిబ్బంది, సీసీ కెమెరా పర్యవేక్షణ, పెట్రోలింగ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలియ జేయడం జరిగింది.

## రాష్ట్రస్థాయి పోటీలకు జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

**తాండూర్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి పోటీలకు అచ్చలాపూర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు ఏ సాంబమూర్తి తెలిపారు. మంగళవారం ఆదిలాబాద్ ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జోనల్ స్థాయి రెజ్లింగ్, కబడ్డీ సెలక్షన్‌లో అండర్-17 రెజ్లింగ్ బాలికల విభాగంలో సీహెచ్ హర్షిత (9వ తరగతి) గోల్డ్ మెడల్, అండర్-17 రెజ్లింగ్ బాలుర విభాగంలో ఆర్ హర్షిత్ (10వ తరగతి) గోల్డ్ మెడల్ సాధించారు. ఈ ఇద్దరు హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని వెల్లడించారు. అండర్-17 కబడ్డీ బాలుర విభాగంలో ఏ రాజ్ కుమార్ అత్యుత్తమ ప్రతిభకనబరిచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏడూళ్ళ బయ్యారంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని వివరించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల హెచ్ఎ పీ ఉమాదేవి, ఏఏపీసీ చైర్మన్ చిలుకమ్మ, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.





## యుడైస్‌లో ఖచ్చితమైన సమాచారాన్ని పొందుపరచాలి

**సెక్టోరియల్ అధికారి భరత్ కుమార్..**

**మందమర్రి, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
విద్యాశాఖ ఏకీకృత సమాచార వ్యవస్థ(యుడైస్)లో సరైన, ఖచ్చితమైన సమాచారం, వంటి పూర్తి వివరాలను అన్ లైన్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని సెక్టోరియల్ అధికారి భరత్ కుమార్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ(మోడల్) పాఠశాలలో మంగళవారం మండలం, పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. యుడైస్ అన్ లైన్ లో నమోదు చేసిన వివరాల ప్రకారమే వచ్చే విద్యా సం..లో అవసరమైన నిధులు, అదనపు తరగతి గదులు, ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు మొదలగు కనీస అవసరాలు మంజూరు అవుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి రాజ్ కుమార్, మండల విద్యాధికారి దత్తు మూర్తి, ప్రధానోపాధ్యాయులు పద్మావతి, అనురాధ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రెడ్ డ్రెస్ లో అనన్య హాట్ షో..



యంగ్ బ్యూటీ అనన్య నాగళ్ళ ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో తన గ్లామరస్ ఫొటోలు షేర్ చేస్తూ వైరల్ అవుతుంటుంది. తాజాగా రెడ్ డ్రెస్ లో ఈ బ్యూటీ గ్లామర్ షో కుర్రకారు హాట్ బీట్ పెంచేసింది. ఈ పిక్స్ ప్రస్తుతం నెట్టింట అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. తెలంగాణ అమ్మాయిగా వెండితెరకు పరిచయమైన అనన్య తనదైన నటన , అందం , అభినయంతో ప్రేక్షకుల్లో మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంది. మల్లేశం, వకీల్ సాబ్ సినిమాలతో ఫుల్ పాపులర్ అయ్యింది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత మెయిన్ లీడ్ గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా పలు సినిమాలతో మెప్పించింది. రీసెంట్ గా షెర్లాక్ హోమ్స్ సినిమాలో మెరిసింది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ చేతిలో ఎలాంటి ప్రాజెక్ట్స్ లేవు. సినిమాల్లో కనిపించకపోయినా సోషల్ మీడియాలో గ్లామరస్ ఫొటోలతో అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా రెడ్ డ్రెస్ లో ఈ బ్యూటీ గ్లామర్ షో కుర్రకారు హాట్ బీట్ పెంచేసింది. ఈ పిక్స్ ప్రస్తుతం నెట్టింట అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. ఆమె ఫ్యాన్స్, నెటిజన్లు లైకులు వర్షం కురిపిస్తున్నారు. వావ్, సూపర్ అంటూ కామెంట్లు పెడుతున్నారు.

# రమ్యకృష్ణ బోల్డ్ లుక్...



దాదాపు ఐదు సంవత్సరాల విరామం తర్వాత దర్శకుడు రామ్ గోపాల్ వర్మ (ఆర్జీవీ) మళ్లీ తనకు ఇష్టమైన హారర్ జానర్‌తో తిరిగొచ్చాడు. ఆయన తెరకెక్కిస్తున్న కొత్త చిత్రం పేరు పోలీస్ స్టేషన్ మేన్ భూత్. ఈ సినిమాలో మనోజ్ బాజ్‌పేయీ ప్రధాన పాత్రలో నటిస్తుండగా, హీరోయిన్‌గా జెనీలియా దేశ్‌ముఖ్ కనిపించబోతున్నారు. ఇప్పటివరకు ఈ సినిమా గురించి అంతగా వివరాలు బయటకు రాలేదు. కానీ నిన్న రాత్రి ఆర్జీవీ సోషల్ మీడియాలో ఒక ఫోటో షేర్ చేయడంతో అభిమానుల్లో పెద్ద చర్చ మొదలైంది. ఆ ఫోటోలో ఉన్న హీరోయిన్ ఎవరో అని అభిమానులు ఊహాగానాలు మొదలుపెట్టారు. అయితే కొద్దిసేపటికి తెలిసిందేంటంటే ఆ లుక్‌లో కనిపించినది మరెవరో కాదు, మన సీనియర్ నటి రమ్యకృష్ణన్ గారే! ఈ రోజు ఉదయం ఆర్జీవీ ఆమె లుక్‌ను రిలీజ్ చేశాడు. ఆ ఫోటోలో రమ్యకృష్ణన్ గారు బోల్డ్ లుక్‌లో అద్భుతంగా కనిపిస్తున్నారు. ఫుల్ మేకప్, ఒంటి నిండా నగలు, ముఖంపై ఉన్న ఆర్ట్ మార్కింగ్స్ అన్నీ ఆమెను పూర్తిగా కొత్త అవతారంలో చూపిస్తున్నాయి. ఆ లుక్‌లో ఆమెను చూసి అభిమానులు షాక్ అవుతున్నారు. ఆమె పాత్ర గురించి ఇంకా పూర్తి వివరాలు చెప్పలేదు. కానీ ఆర్జీవీ స్టైల్‌ను బట్టి చూస్తే, ఇది సాధారణ పాత్ర కాదని అభిమానులు అంటున్నారు. సినిమా మొత్తం హారర్, సస్పెన్స్ ఉండబోతుందనే అంచనాలు ఉన్నాయి. పోలీస్ స్టేషన్ మేన్ భూత్ సినిమాను వావ్ ఎమిరేట్స్ మీడియా ప్రొడక్షన్, కర్మ మీడియా అండ్ ఎంటర్టైన్‌మెంట్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం షూటింగ్ వేగంగా కొనసాగుతోంది. ఎక్కువ భాగం ఇండోర్ లొకేషన్లలోనే జరుగుతోందని సమాచారం.

# హాట్ ఫొటోల్లో నందితా

నందిత శ్వేత ఎక్కడికి పోతావు చిన్నవాడా అనే సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆతర్వాత ఈ అమ్మడికి వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. టాలీవుడ్ లో బ్యాక్ బ్యాక్ సినిమాలు చేస్తుంది. కానీ అదృష్టం మాత్రం కలిసి రావడంలేదు. అయితే ఈమె ఆర్‌జేగా కెరీర్‌ను స్టార్ట్ చేసి ఆ తర్వాత నటనలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆతర్వాత శ్రీనివాస కళ్యాణం, బ్లఫ్ మాస్టర్, ప్రేమకథ చిత్రం 2 సినిమాల్లో నటించింది. కానీ మంచి హిట్ మాత్రం అందుకోలేకపోయింది. దాంతో మెల్లగా ఈ అమ్మడికి ఆఫర్స్ తగ్గుతూ వస్తున్నాయి. ఇక సోషల్ మీడియాలో రకరకాల ఫొటోలతో ఆకట్టుకుంటుంది నందిత. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫొటోలు మతిపోగొడుతున్నాయి. ఓ రేంజ్ లో అందాలతో కవ్విస్తుంది నందిత. నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ అమ్మడు కేవలం నటనతోనే కాదు అందంలోనూ అదరగొడుతుంది.






# బాలయ్య మళ్లీ ద్విపాత్రాభినయం



జాత్ తో హిందీలో కూడా సూపర్ హిట్ అందుకున్న డైరెక్టర్ గోపీచంద్ మలినేని ఈసారి మళ్లీ బాలయ్యతో మరో క్రేజీ మూవీకి రంగ సిద్ధం చేసుకున్నాడు. NBK 111 సినిమా ఒక హిస్టారికల్ బ్యాక్ డ్రాప్ కథతో వస్తుందని తెలిసిందే. ఈ సినిమా లొకేషన్స్ కోసం గోపీచంద్ మలినేని అండ్ టీం రాజస్థాన్ లో వేట ప్రారంభించారు. ఈ సినిమాతో బాలయ్య పాన్ ఇండియా అటెంప్ట్ చేస్తారని తెలుస్తుంది. ఆల్రెడీ అఖండ 2 సినిమాతో నేషనల్ వైడ్ బజ్ క్రియేట్ చేసుకున్న బాలకృష్ణ ఈసారి గోపీచంద్ సినిమాతో నెక్స్ట్ లెవెల్ క్రేజ్ తో రాబోతున్నారు.ఐతే బాలకృష్ణ గోపీచంద్ ఆల్రెడీ వీర సింహారెడ్డి సినిమా చేశారు. ఈ సినిమా లో బాలయ్య ద్విపాత్రాభినయం చేశారు. రెండు పాత్రలు ఫ్యాన్స్ ని మెప్పించాయి. ఐతే అందులో ఓల్డ్ క్యారెక్టర్ మాత్రం ఫ్యాన్స్ కి ఫీస్ట్ ఇచ్చింది. ఐతే బాలకృష్ణ 111 సినిమాలో కూడా ఇలాంటి ట్విస్ట్ ఉండబోతుందని తెలుస్తుంది. బాలకృష్ణ 111 సినిమాలో కూడా ఆయన డ్యుయల్ రోల్ లో కనిపిస్తారని తెలుస్తుంది. ఈసారి ఒక రోల్ కాదు రెండు రోల్స్ కూడా ఒకదానికి మించి మరొకటి అనేలా ఉంటాయని తెలుస్తుంది. ముఖ్యంగా హిస్టారికల్ నేపథ్యంలో వచ్చే రోల్ లో బాలయ్య అదరగొట్టేస్తారని అంటున్నారు. గోపీచంద్ ఈసారి కేవలం మాస్ కథే కాదు కంటెంట్ ఉన్న క్రేజీ స్టోరీతో వస్తున్నారని అంటున్నారు. స్వతహాగా బాలకృష్ణ అభిమాని అయినw గోపీచంద్ ఈ సినిమాతో బాలయ్యను పాన్ ఇండియా స్టార్ గా నిలబెట్టాలని చూస్తున్నారు. ఆల్రెడీ తెలుగు సినిమాలు పాన్ ఇండియా లెవెల్ లో సూపర్ సక్సెస్ సాధిస్తున్న ఈ టైం లో బాలయ్యతో గోపీచంద్ అటెంప్ట్ క్రేజీగా మారుతుంది. అంతేకాదు ఈ సినిమా కాస్టింగ్ విషయంలో కూడా గోపీచంద్ జాగ్రత్త పడుతున్నట్టు తెలుస్తుంది. భారీ బడ్జెట్ తో తెరకెక్కించబోతున్న ఈ సినిమాను కుదిరితే నెక్స్ట్ ఇయర్ ఎండింగ్ లేదా 2027 సంక్రాంతికి రిలీజ్ చేసేలా ప్లాన్ చేస్తున్నారు. వీర సింహా రెడ్డితో బాలయ్యకు హిట్ ఇచ్చిన డైరెక్టర్ గోపీచంద్ మీద నందమూరి ఫ్యాన్స్ పూర్తి కాన్ఫిడెన్స్ పెట్టుకున్నారు. బాలకృష్ణ కూడా అఖండ 2 రిలీజ్ హడావిడి పూర్తి కాగానే నెక్స్ట్ ఆ సినిమాపై ఫోకస్ చేస్తారని తెలుస్తుంది. బాలకృష్ణ 111 సినిమాతో పాటుగా 112వ సినిమాగా ఆదిత్య 999 డిస్కషన్ లో ఉంది. ఐతే ఆ సినిమాను ముందు బాలకృష్ణ సొంతంగా డైరెక్ట్ చేయాలని అనుకున్నా అది రిస్క్ అనిపించి క్రిష్ డైరెక్షన్ లో చేయాలని అనుకుంటున్నారట. ఐతే క్రిష్ కూడా రీసెంట్ గా మంచి ఫాం కనబరచలేదు. అనుష్క ఘాటితో సత్తా చాటతాడని అనుకున్న అతను తీవ్రంగా డిజప్పాయింట్ చేశాడు. మరి క్రిష్ చేతుల్లోనే ఆదిత్య 999 ఉందా మరో డైరెక్టర్ ని తీసుకుంటారా అన్నది చూడాలి.

# డ్యూడ్ ఇప్పుడు OTTలో..!



దీపావళి స్పెషల్ గా విడుదలై భారీ హిట్‌గా నిలిచిన డ్యూడ్ సినిమా ఇప్పుడు OTT ప్రేక్షకులను అలరించడానికి సిద్ధంగా ఉంది. ప్రదీప్ రంగనాథన్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన విజయాన్ని సాధించింది. విడుదలైన రెండో వారంలోనే రూ.100 కోట్లకు పైగా వసూలు చేస్తూ, ప్రదీప్ కెరీర్‌లో వరుసగా మూడో 100 కోట్లు దాటిన సినిమా గానూ నిలిచింది. కొత్త దర్శకుడు కీర్తిశ్వరన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం యూత్ ఫుల్ రొమాంటిక్ కామెడీగా తెరకెక్కింది. థియేటర్లలో మంచి టాక్‌తో దూసుకెళ్లిన ఈ సినిమా ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లోకి రావడానికి సన్నద్ధమవుతోంది. తాజా సమాచారం ప్రకారం, నవంబర్ 14, 2025న డ్యూడ్ సినిమా నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్‌కు సిద్ధమవుతోంది. అయితే నెట్‌ఫ్లిక్స్ ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు కానీ, అభిమానుల్లో ఇప్పటికే భారీ ఆసక్తి నెలకొంది. ఈ సినిమా తమిళంతో పాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో కూడా విడుదల కానుంది. అంటే దక్షిణ భారత ప్రేక్షకులందరూ ఈ యూత్ ఎంటర్‌టైనర్‌ను తమ భాషలో ఆస్వాదించవచ్చు. మమితా బైజు (ప్రేమలూ ఫేమ్) హీరోయిన్‌గా నటించగా, ఆమె నటన ప్రేక్షకుల మనసు దోచుకుంది. ప్రముఖ నటుడు ఆర్. శరత్‌కుమార్ ఒక ప్రత్యేకమైన పాత్రలో కనిపించగా, నేహా శెట్టి కేమియో పాత్రలో మెరిసింది. ప్రతి పాత్ర కూడా కథకు సరైన బలం అందించిందని ప్రేక్షకులు అంటున్నారు. మైత్రి మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మించగా, ఇది వారి రెండవ తమిళ ప్రాజెక్ట్ కావడం విశేషం. ఈ చిత్రానికి సాయి అభ్యంకర్ సంగీతం అందించగా, ఆయన ఇచ్చిన మ్యూజిక్ యూత్ ని బాగా ఆకట్టుకుంది. సినిమా కథలో ప్రేమ, వినోదం, యూత్ ఎనర్జీ, ఫ్యామిలీ ఫీలింగ్ అన్నీ సమపాళ్లలో ఉండటంతో ప్రేక్షకులు థియేటర్లలో మంచిగా ఎంజాయ్ చేసారు. ఇప్పుడు అదే వినోదాన్ని OTTలో కూడా చూడటానికి అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మొత్తానికి, డ్యూడ్ సినిమా థియేటర్ రన్ పూర్తి చేసుకొని ఇప్పుడు డిజిటల్ స్క్రీన్‌పై మళ్లీ మ్యాజిక్ చేయనుంది. నవంబర్ 14 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో ఈ హిట్ సినిమాని మళ్ళీ చూడండి.

# ఆదిలాబాద్ నుంచే పోటీ



- జిల్లాలో తీవ్ర సమస్యలు
- అసెంబ్లీలో కొట్లాడతా
- కాంగ్రెస్‌ది పచ్చిమోసం
- జాగృతి చీఫ్ కవిత..

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)
వచ్చే ఎన్నికల్లో ఆదిలాబాద్ నుంచి పోటీ చేస్తానని తెలంగాణ జాగృతి చీఫ్ కల్వకుంట్ల కవిత కుండ బద్దలు కొట్టారు. ఇక్కడి సమస్యలు చూస్తే పోటీ చేయాలనిపిస్తోందన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో తీవ్రమైన సమస్యలున్నాయని చెప్పారు. ఇక్కడి అభివృద్ధి చూస్తే 15,16వ శతాబ్దంలో ఉన్నట్టుగా అని పిస్తోందన్నారు. ప్రకృతి వనరులకు నిలయమైన ఆదిలాబాద్ బాగా వెనుకబడి పోయిందన్నారు. ఇక్కడి సమస్యలపై గట్టి పోరాటం చేస్తానన్నారు. చట్ట సభల్లో పోరాడి అభివృద్ధికి పాటుపడతానని చెప్పారు. పత్తిరైతులు సంక్షోభంలో ఉన్నారన్నారు. సాగు నీరందక రైతాంగం ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తేమశాతం పెంచాలని కేంద్రంపై ఒత్తిడి పెంచనున్నట్లు కవిత చెప్పారు. ఆదిలాబాద్‌లో చెప్పుకోదగ్గ పరిశ్రమలు ఒక్కటి కూడా లేవన్నారు. సమస్యలకు పరిష్కారం తెలంగాణ రావడం అనుకున్నాం కానీ రాష్ట్రం వచ్చాక కూడా కొన్ని సమస్యలున్నాయన్నారు. పంచాయతీ గ్రామాల్లో రేషన్ షాపులు కూడా లేవన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే ఆదిలాబాద్ అభివృద్ధిపై దృష్టి సారించడం లేదని స్పష్టమవుతుందని విమర్శించారు. ప్రైవేట్ కాలేజీలకు వెంటనే ఫీజు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు కవిత. కాంగ్రెస్ నేతలకు జూబ్లీహిల్స్ బైపోల్ ప్రచారంపై ఉన్న శ్రద్ధ పత్తి రైతులపై లేదని విమర్శించారు.

## పత్తి రైతులను పట్టించుకొనే వారేరీ...?

రైతులను గాలికి వదిలేసిన రేవంత్ సర్కార్..
పట్టించుకోని స్థానిక ప్రజాప్రతినిధులు

పత్తి రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. వారి సమస్యలు వింటే బాధేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మొంథా తుఫాన్ వల్ల పంట దెబ్బ తిని నష్ట పోయారని అన్నారు. అమ్మదానికి పోతే తేమ పేరుతో పత్తి రైతులను వ్యాపారులు మోసం చేస్తున్నారని మండిపడ్డారు. రెండు రోజుల జిల్లా పర్యటనకు వచ్చిన ఆమె మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 20 శాతానికిపైగా తేమ ఉన్న పంటను కూడా పూర్తి మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.పత్తి రైతులను పట్టించుకొనే వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేసారు. సీసీఐ వల్ల రైతులు ఇబ్బంది పడుతుంటే ఎమ్మెల్యేలు, ఎంపీలు ఏం చేస్తున్నారు..? అని కవిత ప్రశ్నించారు. చనాక-కొరటా బ్యారేజీ ఎందుకు పూర్తి చేయడం లేదో ప్రభుత్వం చెప్పాలని నిలదీశారు. గత బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టు అంచనాలు పెంచారని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ వచ్చాక పనులను ఆపేశారని పేర్కొన్నారు. దీంతో రైతులకు ప్రయోజనం లేకుండా పోతోందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ లోని కొమురం భీం కాలనీలో ఆదివాసులు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని ప్రభుత్వం వారిని పిలిచి మాట్లాడితే సమస్య తీరుతుందన్నారు. ఇక్కడ పేద వారికోసం ఏం చేయట్లేదు గానీ.. మావాలలో 181 ఎకరాల ప్రభుత్వ భూమిని పెద్ద వాళ్ల కోసం రిజిస్ట్రేషన్ చేశారన్నారు. అదేవిధంగా జైనథ్ ఆలయం గర్భగుడిలో నీళ్లు వస్తున్నాయని, ఇక్కడ ఉన్న ఎంపీ నగేష్ రూ.20 లక్షలు అందించి సమస్య పరిష్కరించాలన్నారు. ఆదిలాబాద్‌లో ఐటీ టవర్ పూర్తయ్యాక కంపెనీలు వచ్చేలా మంత్రి శ్రీధర్ బాబు కృషి చేయాలన్నారు. ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ కోసం భూ సేకరణలో ప్రజల ఇళ్లు కోల్పోకుండా ప్రభుత్వం చూడాలన్నారు. ఆదిలాబాద్ టౌన్ లో రెండు అండర్ బ్రిడ్జ్ లు, ఒక ఓవర్ బ్రిడ్జి లు పూర్తి కాలేదన్నారు. మరోవైపు పటాన్ చెరు, ఆర్మూర్, ఆదిలాబాద్ రైల్వే లైన్ వచ్చేలా స్థానిక ఎంపీ కేంద్రంతో మాట్లాడాలన్నారు. ప్రైవేట్ కాలేజ్ ల బంద్ కు తాను మద్దతిస్తున్నానని కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించకపోవడం సిగ్గుచేటన్నారు. విలేకరుల సమావేశంలో టీయుడబ్ల్యూజే రాష్ట్ర నాయకుడు సయ్యద్ ఇస్మాయిల్‌తో పాటు జాగృతి నాయకులు పాల్గొన్నారు.





## మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య

మందమర్రి, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)
దాంపత్య జీవితంలో మనస్పర్థలు రావడంతో భార్యతో తెగతెంపులు చేసుకుని జీవితంపై విరక్తి చెంది సింగరేణి కార్మికుడు మెంగని శ్రీకాంత్(31) గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మున్సిపల్ పరిధిలోని రామకృష్ణాపూర్(వి)లో మంగళవారం వెలుగు చూసింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతునికి 11 సంవత్సరాల క్రితం వివాహం కాగా గత 4 సంవత్సరాలుగా భార్యభర్తల మధ్య మనస్పర్థలు చోటుచేసుకొని నెల రోజుల క్రితం ఇద్దరి అంగీకారంతో విడాకులు తీసుకున్నారని అప్పటినుండి మృతుడు మానసికంగా కృంగిపోయి ఈ నెల 1న రాత్రి ఇంట్లో వ్యవసాయ పనుల కోసం తీసుకొచ్చిన గడ్డి మందు సేవించగా గమనించిన బంధువులు మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఈ నెల 3న మృతిచెందాడు. ఈ మేరకు మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ ఎస్సై రాజశేఖర్ కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.

## ముత్నూర్‌లో అనుమతి లేకుండా నిర్మించిన ఇల్లు సీజ్

ఇంద్రవెల్లి, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)
ఇంద్రవెల్లి మండలంలోని ముత్నూర్‌లో అనుమతి లేకుండా నిర్మించిన ఇంటిని రెవెన్యూ అధికారులు మంగళవారం సీజ్ చేశారు. తహ సీల్దార్ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాలు.. మండలంలోని మెండపల్లి గ్రామానికి చెందిన కుంటల నర్సయ్య ముత్నూర్ అనుమతి లేకుండా రెండు అంతస్తుల భవనం నిర్మించాడు. ఈ విషయమై అదే గ్రామానికి చెందిన బండారి లక్ష్మీనర్సయ్య హైకోర్టుకు వెళ్లాడు. అక్కడి ఆదేశాల మేరకు ఇంటిని సీజ్ చేసి పంచాయతీ ఆధీనంలో తీసుకున్నట్లు తహసీల్దార్ తెలిపారు. అధికారులు, పోలీసులు ఉన్నారు. కాగా, పంచాయతీ నుంచి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఇంటిని సీజ్ చేయడం సరికాదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కాంబ్లే బాలాజీ అన్నారు. ముత్నూర్‌లో మాట్లాడారు. నాయకులు శ్రీను, ఆశోక్, రాందాస్, రాజలింగు ఉన్నారు.




## చెట్లు నరికిన కేసులో రిమాండ్

ఉట్నూర్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)
అటవీ ప్రాంతంలో చెట్లు నరికిన ఒకరిపై మంగళవారం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు బీర్సాయిపేట ఫారెస్ట్ రేంజ్ అధికారి అరుణ తెలిపారు. ఆమె తెలిపిన వివరాల మేరకు మండలంలోని కుమ్మరికుంటకు చెందిన మడావి మానిక్ రావు గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో చెట్లు నరకడంతో అరెస్టు చేసి మంగళవారం మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా 14 రోజుల రిమాండ్ విధించినట్లు తెలిపారు.

## దాడికి పాల్పడిన ముగ్గురిపై కేసు

తానూర్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)
ఇద్దరిపై దాడికి పాల్పడిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై హన్మాండ్లు తెలిపారు. మండలంలోని మహలింగ గ్రామానికి చెందిన ఆనంద్, ఆదికృష్ణతో ఆదే గ్రామానికి చెందిన గణేశ్, తరుణ్, కిరణ్‌కు పాత గొడవలు ఉన్నాయి. ఇది మనసులో పెట్టుకుని సోమవారం రాత్రి గణేశ్, తరుణ్, కిరణ్ ఫోన్ చేసి ఆనంద్, ఆదికృష్ణను గ్రామ శివారులోకి పిలిపించారు. మాటామాట పెరగడంతో ముగ్గురూ కలిసి ఆనంద్, ఆదికృష్ణపై కర్రలతో దాడి చేయడంతో గాయాలయ్యాయి. బాధితులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో మంగళవారం ఎస్సై హన్మాండ్లు గ్రామానికి చేరుకుని వివరాలు సేకరించారు. గణేశ్, తరుణ్, కిరణ్‌పై కేసు నమోదు చేశారు.

## డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధనకు పదోన్నతి

ఆదిలాబాద్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)
జిల్లా వైద్యారోగ్య శాఖలో డిప్యూటీ డీఎంహెచ్‌వోగా పని చేస్తున్న డాక్టర్ సాధనకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ డైరెక్టర్‌గా పదోన్నతి కల్పిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 36 మంది డిప్యూటీ డీఎంహెచ్‌వోలకు అదనపు డీఎంహెచ్‌వోగా పదోన్నతులు కల్పించగా, జిల్లా నుంచి ఈ మెకు పదోన్నతి లభించింది. ఉట్నూర్ ఐటీడీఏ అడిషనల్ డీఎంహెచ్‌వోగా పోస్టింగ్ కల్పించారు. ఈ సందర్భంగా ఆమెకు వైద్యారోగ్యశాఖ అధికారులు, ఉద్యోగులు అభినందనలు తెలిపారు.



## అభివృద్ధిలో ముఖరా(కే) ఆదర్శం

ఇచ్చోడ, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)
అభివృద్ధిలో ముఖరా (కే) పంచాయతీ ఆదర్శంగా నిలుస్తోందని ఎంపీడీవో నరేశ్ అన్నారు. మంగళవారం ముఖరా (కే) పంచాయతీని సందర్శించారు. సేంద్రియ ఎరువుల తయారీ, నూతన పంచాయతీ భవనం, బృహ త్ పల్లె ప్రకృతివనం, వైకుంఠధామం, సామూహిక మ రుగుదొడ్లను పరిశీలించారు. అనంతరం పార్కులో మొక్కనాటారు. ఆయన వెంట ఎంపీవో అనంద్, ఈజీ ఎస్ ఏపీవో నరేందర్ గౌడ్ ఉన్నారు.

## రైతుపై కత్తులతో దాడిచేసిన దొంగలు

నేరడిగొండ, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)
నేరడిగొండ మండలంలోని చించోలిలో సోమవారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తులు సీడం రవికి చెందిన ఎడ్లజతను దొంగిలించేందుకు యత్నించారు. చప్పుడు కావడంతో గమనించిన రవి అడ్డుకు నేందుకు ప్రయత్నించాడు. ఈక్రమంలో అతనిపై కత్తులతో దాడిచేసి తీవ్రంగా గాయపర్చారు. బాధితుడి కేకలువిని స్థానికులు రావడంతో దొంగలు పరారయ్యారు.



## మద్యానికి బానిసై ఆత్మహత్య

లక్ష్మణచాంద, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)
ఆర్ఎంపీ వైద్యుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని బాబాపూర్ గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు మాలెపు రాజు(39) కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. ఇటీవల అతని భార్య మూడో కాన్పు కోసం పుట్టింటికి వెళ్లింది. మంగళవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుని భార్య చందన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.



## కల్వల లక్ష్మణ్ కన్నుమూత

కాసిపేట, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)
కాసిపేట మండలానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు కల్వల లక్ష్మణ్ అనారోగ్యంతో మంగళవారం తుది శ్వాస విడిచారు. 33 ఏళ్లుగా కాసిపేట ఒకటవ గనిలో హాలర్ ఆపరేటర్‌గా పనిచేసిన ఆయన, కార్మికుల సమస్యలపై పోరాడిన నాయకునిగా పేరుగాంచారు. మూడుసార్లు కాసిపేట మండల కార్యదర్శిగా, విద్యా కమిటీ చైర్మన్‌గా పనిచేసిన ఆయన, తెలంగాణ ఉద్యమంలో రెండుసార్లు జైలుకు కూడా వెళ్లారు.



## ఉరేసుకుని ఒకరు ఆత్మహత్య

కుంటాల, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)
ఇంటినిర్మాణానికి చేసిన అప్పులు ఎలా తీర్చాలని మనస్తాపానికి గురై ఒకరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై అశోక్ తెలిపిన వివరాల మేరకు కుంటాలకు చెందిన పూర్ణం అడెల్లు (44)ఇటీవల కొత్తగా ఇంటిని నిర్మించుకున్నాడు. ఇందుకు రూ.3 లక్షల వరకు అప్పు చేశాడు. తీర్చేమార్గం కనిపించకపోవడంతో మనస్తాపానికి గురయ్యాడు. మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకున్నాడు.



## రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచాలి

ఆసిఫాబాద్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ అండర్17 బాలుర కబడ్డీ జోనల్ పోటీలలో జిల్లా జట్టు ప్రథమ స్థానం సాధించింది. ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, ఆసిఫాబాద్ జిల్లాల జట్లు పాల్గొన్నగా ఈ పోటీల్లో ఆసిఫాబాద్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. విజేత జట్టును అభినందించిన ఎస్జీఎఫ్ సెక్రటరీ బి. వెంకటేశం మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.



### ధాన్యం కొనుగోలు కోసం

# పూర్తి స్థాయి ఏర్పాట్లు

### మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య

**మంచిర్యాల, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
2025- 26 సంవత్సరానికి గాను వరి ధాన్యం కొనుగోలు కొరకు జిల్లాలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 150, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 97, డి.సిఎంఎస్ ఆధ్వర్యంలో 63, మెప్మా ఆధ్వర్యంలో 7 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో అంచనా 1 లక్ష 57 వేల 642 ఎకరాలలో వరి సాగు జరిగి 2 లక్షల 32 వేల 743 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కొరకు జిల్లాలో 58 లక్షల 18వేల 575 గోనె సంచులు అవసరం కాగా ప్రస్తుతం 31 లక్షల 35 వేల 243 గన్ని సంచులు అందుబాటులో ఉన్నాయని, మిగతావి రవాణాలో ఉన్నాయని తెలిపారు. 6 వేల 409 టార్పాలిన్లు, 90 ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్లు, 447 తేమ యంత్రాలు, 493 ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, 285 డయల్ కాలిపర్స్, 285 హస్క్ రిమూవర్స్, 48 మాన్యువల్ ప్యాడి క్లీనర్లు, 2 ప్యాడి డ్రైవర్లు మార్కెట్ శాఖ ఆధ్వర్యంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పంట పూర్తి పక్వానికి వచ్చిన తర్వాత కోసినట్లయితే నాణ్యత ప్రమాణాలకు అణువుగా ఉంటుందని, రైతులకు నష్టం ఉండదని తెలిపారు. రైతులు ప్రభుత్వ నిర్దేశిత నాణ్యత ప్రమాణాల మేరకు ధాన్యాన్ని ఆరబోసి, శుభ్రపరచి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, కొనుగోలు కేంద్రాల వద్ద వ్యవసాయ విస్తరణ అధికారులతో టోకెన్లు పొంది సకాలంలో ధాన్యం విక్రయించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో జి పి ఓలు, క్లస్టర్ స్థాయిలో ప్రత్యేక అధికారులు, మండల స్థాయిలో తహసిల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ స్థాయిలో మంచిర్యాల నియోజకవర్గానికి రాజస్వ మండల అధికారి, బెల్లంపల్లి నియోజకవర్గానికి సబ్ కలెక్టర్, చెన్నూర్ నియోజకవర్గానికి ప్రత్యేక గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ లను నియమించి కొనుగోలులో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సన్న రకం వడ్లకు బోనస్ ఇస్తున్నందున అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో బృందాలను ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలు అవకతవకలు జరిగినట్లయితే సంబంధిత కేంద్రాల నిర్వహకులు, అధికారులు, రవాణా గుత్తేదారులు, సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి రెవెన్యూ రికవరీ చట్టం ద్వారా వారి నుండి నష్టాన్ని వసూలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు ధాన్యం కొనుగోలులో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నం. 1967, 1800 4250 0333 లలో, సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నం. 6303928682 లో సంప్రదించవచ్చని తెలిపారు.





# నేడు కార్తీక పౌర్ణమి

- గౌరీ నోములు ఆచరించనున్న మహిళలు
- ఆలయాల్లో దీపారాధన, ప్రత్యేక పూజలు..
- గూడెం, బాసర సరస్వతీ క్షేత్రంలో ఏర్పాట్లు

**ఆదిలాబాద్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బుధవారం కార్తీక పౌర్ణమి వేడుకలను వైభవంగా నిర్వహించుకునేందుకు భక్తులు ఏర్పాట్లు పూర్తి చేసుకోనున్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో మహిళలు దీపారాధన చేయనున్నారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఆలయ కమిటీలు అందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. అమావాస్య నోములు లేని మహిళలు, కార్తీక పౌర్ణమి సందర్భంగా కేదారేశ్వర, గౌరీ నోములు నోచుకోనున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నోములు, వ్రతాలు చేసుకోనున్నారు. ఈ సందర్భంగా బాణాసంచా పేల్చడం ఆనవాయితీగా వస్తోంది. శైవాలయాల్లో అర్చకులు లఘున్యా సపూర్వక, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకాలు చేయనున్నారు. కార్తీక పౌర్ణమి నాడు ఆలయాల్లో ఉసిరికాయ దీపాలు వెలిగిస్తే సకల దోషాలు తొలుగుతాయని అర్చకుడు రాఘవేంద్ర శర్మ తెలిపారు.

### ఆదివాసీ గూడేల్లో

# సీసీ రోడ్లు వేయాలి



**కాసిపేట, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
తక్షణమే ఆదివాసీ గూడాల్లో సీసీ రోడ్లు వేయాలని సీపీఎం నాయకురాలు సిడం జంగు బాయి డిమాండ్ చేశారు. మంగళవారం మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం మల్కెపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గూడాల్లో సీపీఎం ఆధ్వర్యంలో పర్యటించి ఆదివాసులతో మాట్లాడి ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఆదివాసులు నివాసం ఉంటున్న గూడాల్లో సీసీ రోడ్లు వేయాలని కోరారు. మల్కెపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఆదివాసీలు నివసిస్తున్న ప్రాంతంలోని గూడాల్లో సీసీ రోడ్లు లేక బురద రోడ్లపైనే ఆదివాసీలు ఏళ్ల తరబడి నడవాల్సి వస్తుందని, ఎన్ని ప్రభుత్వాలు మారినా ఈ ప్రాంతంలోని వాడల్లో రోడ్లు వేయకపోవడం దురదృష్టకరమన్నారు. ఆదివాసీలు అంటే ప్రభుత్వానికి ఎంత గౌరవం ఉందో అర్థమవుతుందన్నారు. రోడ్లు వేయకపోతే ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీలు ఆత్రం సుజాత, అర్క రాంబాయి, ఆత్రం మారు, ఆత్రం మణి, ఆత్రం పుల్తీబాయి తదితరులు పాల్గొన్నారు.

### సమస్యల సత్వర పరిష్కారానికి

# పైలట్ ప్రజావాణి

**నార్నూర్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
గ్రామాల్లో నెలకొన్న సమస్యలను త్వరితగతంగా పరిష్కరించేందుకు పైలట్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని డివిజనల్ పంచాయతీ అధికారి ప్రభాకర్ అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో పైలట్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల నుంచి వివిధ అర్జీలు రావడంతో వాటిని పరిశీలించి, సమస్య పరిష్కారానికి కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జాడీ రాజా లింగం, ఎంపీడీవో పుల్లారావు, సూపరింటెండెంట్ రాథోడ్ గంగాసింగ్, డిప్యూటీ తహసీల్దార్ శ్యాంసుందర్, ఈజీఎస్ ఏపీవో రాథోడ్ సురేందర్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.





### బెల్లంపల్లిలో ప్రారంభమైన

# రోడ్డు విస్తరణ పనులు

**బెల్లంపల్లి, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణంలోని ఏఎంసి నెంబర్-2 గ్రౌండ్ ప్రాంతంలో మంగళవారం ఎట్టకేలకు మున్సిపల్ అధికారులు రోడ్డు విస్తరణ నిర్మాణ పనులను ప్రారంభించారు. పట్టణం లోని ఏరియా ఆసుపత్రి నుండి కాంటా చౌరస్తా వరకు 100 ఫీట్ల వెడల్పుతో ఈ పనులను చేపట్టనున్నారు. ఇప్పటికే కాంటా చౌరస్తాలో ఉన్న చిరు వ్యాపారుల దుకాణాలను కూల్చివేశారు. రూ.7 కోట్ల వ్యయంతో ఈ పనులను చేపడుతున్నారు.


### వార్షిక పరీక్ష ఫలితాల్లో

# జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

**ఆసిఫాబాద్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని ఈ నేపథ్యంలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లాలోని 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లతో విద్యార్థులు, అధ్యాపకుల హాజరు, ముఖ గుర్తింపు యాప్, విద్యాబోధన, మౌలిక వసతుల కల్పన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థలు బలోపేతం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని ఈ నేపథ్యంలో జూనియర్ కళాశాలలో పూర్తి సదుపాయాలు కల్పించడం జరిగిందని, విద్యార్థుల సంఖ్య పెంపొందించే విధంగా కృషి చేయాలని తెలిపారు. విద్యార్థుల గైర్హాజరు పై వారి తల్లితండ్రులతో మాట్లాడి క్రమం తప్పకుండా హాజరయ్యేలా కృషి చేయాలని తెలిపారు. వార్షిక పరీక్ష ఫలితాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపే విధంగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. కార్యక్రమంలో మాధ్యమిక విద్యాశాఖాధికారి రాందాస్ పాల్గొన్నారు.



# విద్యార్థులకు బహుమతులు అందజేత



**కాసిపేట, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
మండల స్థాయి పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎంఈవో ముక్తవరం వెంకటేశ్వర స్వామి బహుమతులు అందజేశారు. కాసిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీసాట్, గజిటెడ్ హెడ్ మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా  ఉపన్యాస, వ్యాస రచన, టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. ప్లాస్టిక్ వద్దు.. పర్యావరణాన్ని రక్షిద్దాం అనే అంశంపై నిర్వహించిన ఉపన్యాస పోటీల్లో మొదటి బహుమతి ప్రీతి కుమారి, రెండో బహుమతి సహస్ర, మూడో బహుమతి సాయి తేజ గెలుచుకున్నారు. 'విద్యార్థి జీవితంలో క్రమశిక్షణ యొక్క ప్రాధాన్యత.. తల్లిదండ్రుల పాత్ర' అనే అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో మొదటి బహుమతి అశ్రత్ సాయి, రెండో బహుమతి తనియా చూర, మూడో బహుమతి అవంతిక గెలుపొందారు. టాలెంట్ టెస్ట్‌లో 50 ప్రశ్నలకు సంబంధించి పోటీ పరీక్షల్లో మొదటి బహుమతి అల్లం సాత్విక, రెండో బహుమతి శ్రీ వర్ష, మూడో బహుమతి అశ్విత గెలుపొందారు. గెలుపొందిన మూడు విభాగాల్లోని మొదటి బహుమతి సాధించిన విద్యార్థులు ఈ నెల 7వ తేదీన జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో రాథోడ్ రమేష్, కాంప్లెక్స్ హెచ్ఎం సుధాకర్, ఇన్‌చార్జి హెచ్ఎం రమణారెడ్డి, న్యాయ నిర్ణేతలు గణేష్, శంకర్, మోహన్, అరుణ, జ్యోతి పాల్గొన్నారు.

## నాగోబాలో.. పూజలు



కేస్లాపూర్ లోని నాగోబా ఆలయాన్ని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చరిత్ర, నాగోబా ప్రాశస్త్యత, నాగోబా జాతర ప్రాముఖ్యతను మెస్రం వంశీయులు ఆమెకు వివరించారు.

## బలోపేతం చేస్తాం..

జాగృతి ని మళ్లీ బలోపేతం చేస్తామని కవిత పేర్కొన్నారు. ప్రజల సమస్యలు తీర్చేందుకు తాము కొట్లాడుతామని, భవిష్యత్ లో ఏం జరుగుతుందో ఇప్పుడే చెప్పలేనని చెప్పారు. ఫిబ్రవరి 13 వరకు జనం బాట పూర్తవుతుందని, నాలుగు నెలలో ప్రజలకు సంబంధించిన నాలుగు సమస్యలు పూర్తైన మా జన్మ ధన్యమైనట్లేనని కవిత తెలిపారు. బోథ్ నియోజకవర్గంలోనే గతంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాదయాత్ర ప్రారంభించారని, అప్పుడు చాలా హామీలు ఇచ్చారని, ఇప్పుడు వాటిని తీర్చే స్థాయిలో ఉన్నారని వెంటనే పూర్తి చేయాలన్నారు. సామాజిక తెలంగాణనే తమ లక్ష్యమని, మా ఎజెండా నచ్చిన వారిని, నచ్చని వాళ్లను కూడా వెల్ కం చేస్తున్నామని కవిత పేర్కొన్నారు.





తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు

**అడవుల జిల్లాపై తన దైన ముద్రవేసిన కవిత**

# సామాజిక తెలంగాణే లక్ష్యం

- రెండో రోజు సాగిన జాగృతి జనం బాట
- మేధావులు, విద్యావేత్తలతో సమావేశం
- గ్రంథాలయంలో నిరుద్యోగులతో మాటా మంతి
- రిమ్స్ ఆస్పత్రిని సందర్శించి రోగులకు పరామర్శ
- ఆస్పత్రిలో సౌకర్యాలు మెరుగు పర్చాలని డిమాండ్
- వైద్య విద్యార్థుల సమస్యలపై ఆరా
- నాగోబా ఆలయంలో పూజలు చేసిన కవిత
- ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపం వద్ద నివాళులు



### ఆదిలాబాద్ నిండా సమస్యలే..

ఇంద్రవెల్లి అమర వీరుల స్థూపం చూడగానే...తెలంగాణ ప్రజలకు భక్తి భావన, విప్లవ భావన, దేశ భక్తి కలుగుతుందని జాగృతి అధ్యక్షురాలు కవితి అన్నారు. ఆదిలాబాద్ లో జనం బాటలో భాగంగా మంగళవారం ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపానికి ఆమె నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఇంద్రవెల్లి అమర వీరుల స్థూపం చూస్తే అన్యాయాన్ని సహించి ఊరుకోకుండా ముందుకు నడిపించే స్ఫూర్తి కలుగుతుందన్నారు. ఇక్కడి గిరిజన బిడ్డల తిరుగుబాటు మన బిడ్డలందరికీ ఉగ్గు పాలతో నేర్పించాల్సిన పాఠాలన్నారు. ఇంద్రవెల్లి స్థూపం వద్దకు వచ్చి నివాళులర్పించడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. ఏ త్యాగాలు, పోరాటాలు, విప్లవాలు చేసి తెలంగాణ సాధించుకున్నామో... ఆ తెలంగాణలో అందరికీ న్యాయం జరగాలన్నారు. గతంలో కొంతవరకు మనం న్యాయం చేసుకున్నామని, కానీ ఈ రెండేళ్లలో పరిస్థితి దిగజారిందన్నారు. భవిష్యత్ తెలంగాణ ఎలా ఉండాలన్నది మనందరం ఆలోచన చేసుకోవాలని చెప్పారు. జనం బాట కార్యక్రమంలో ప్రజలతో ఈ అంశాలన్ని మాట్లాడుతూ ముందుకు కదులుతున్నట్లు కవిత చెప్పారు. ఆదిలాబాద్ లోపర్యటన సమస్యల సమహారంగా సాగిందని చెప్పారు. ఇన్ని సమస్యలు ఆదిలాబాద్ చూడటం బాధాగా ఉందన్నారు.

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి) కాంగ్రెస్ ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారం మీదనే శ్రద్ధ ఉందని, తుఫాన్ వల్ల ఇబ్బంది పడుతున్న రైతుల మీద ప్రేమే లేదని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. జనబాటలో భాగంగా ఆదిలాబాద్ లో జిల్లాలో రెండో రోజు మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. రూరల్ ప్రాంతంలో ఉప ఎన్నిక వచ్చి ఉంటే రైతుల అన్ని సమస్యలు తీరేవన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, కానీ ఈ ప్రభుత్వంలో రైతు సంతోషంగా లేడన్నారు. రైతును విస్మరిస్తే రాజ్యం బాగుండదని, రైతుకు అన్యాయం చేయవద్దని కవిత కోరారు.

### తేమ శాతం తీసేయ్యాలి..

పత్తి రైతు యార్డ్ లోకి రాగానే తేమ శాతం చూస్తున్నారని, అలా కాకుండా వారు ఆరబెట్టుకున్న తర్వాత తేమ శాతం చూడాలని కవిత పేర్కొన్నారు. ఈ విషయంపై కలెక్టర్ తో మాట్లాడితే సమస్య పరిష్కారానికి అంగీకరించారని, ప్రతిపక్షం మాదిరిగా వాయిస్ తాము వినిపిస్తామని చెప్పారు. సీసీఐ చైర్మన్ తోనూ తాను మాట్లాడతానని, కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ తో తనకు పరిచయం ఉందని వారితో మాట్లాడి పత్తి రైతుకు మేలు చేస్తానని కవిత భరోసా ఇచ్చారు. ఆంధ్రా, తెలంగాణలో తుపాను కారణంగా ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయని, వీటి గురించి బీజేపీ ఎంపీ కేంద్రంతో మాట్లాడి పత్తి రైతుకు మేలు చేయాలని కోరారు.

### ప్రాజెక్టులు పూర్తి చేయాలి..

ఆదిలాబాద్ జిల్లాలో చనాఖా- కొరటా, కుప్తి ప్రాజెక్ట్ లు కావాల్సి ఉన్నాయని జాగృతి అధ్యక్షురాలు కవిత తెలిపారు. చనాఖా- కొరటా ప్రాజెక్ట్ ది గమ్మతి కథ. 3 వందల కోట్ల అంచనాలు కాస్త 2 వేల కోట్లు అయ్యాయని, ప్రాజెక్ట్ వ్యయం ఎందుకు పెరిగిందో



బీఆర్ఎస్ చెప్పాలని డిమాండ్ చేశారు. చనాఖా- కొరటా ప్రాజెక్ట్ తక్షణమే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరో 10 శాతం పనులు పూర్తి చేస్తే...50 వేల ఎకరాలకు నీళ్లు వస్తాయని కవిత తెలిపారు. ఆదిలాబాద్ నడిబొడ్డున ఉన్న కొమురం భీమ్ కాలనీలో వెయ్యి మంది వివిధ ఆదివాసీ తెగల నివాసానికి సంబంధించి సమస్య ఉందని, ఈ భూమిలో ప్రైవేట్ వాళ్ల భూములు ఉన్నాయంటున్నారని, ప్రభుత్వం వారిని పిలిచి మాట్లాడితే సమస్య తీరుతుందని పేర్కొన్నారు. బోథ్ ను రెవెన్యూ డివిజన్ చేసుకునేందుకు జాగృతి శ్రేణులు పోరాటం చేస్తారని చెప్పారు. కుప్తి ప్రాజెక్ట్ లో ఇప్పటి వరకు తట్టెడు మట్టి కూడా తీయలేదని మండిపడ్డారు. సిరిచెలిమ వద్ద కూడా ప్రాజెక్ట్ చేపట్టాల్సి ఉందని, బోథ్ లో అన్ని ప్రాజెక్ట్ లను పూర్తి చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామన్నారు.

### టూరిస్ట్ ప్లేస్ గా మార్చాలి..

జైనత్ టెంపుల్ కు 11 వందల ఏళ్ల చరిత్ర ఉందని కవిత తెలిపారు. గర్భగుడిలోకి నీళ్లు వస్తున్నాయని, ఇక్కడి ఎంపీ నగేష్ అన్న రూ. 20 లక్షలు ఇస్తే చాలు సమస్య తీరుతుందన్నారు. బీజేపీ నేతలు ఎన్నికలు వచ్చినప్పుడు రాముడి పేరు చెప్పి ఓట్లు అడుగుతారని, ఎన్నికలు అయిన తర్వాత కూడా దేవుని కోసం పనిచేయాలని సూచించారు. తాను కూడా వీలైనంత సాయం చేస్తానని, వచ్చే ఏడాది నాటికి సమస్య లేకుండా చేసుకుందామని భరోసా నిచ్చారు. ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ జైనత్ ను టూరిస్ట్ సర్కిల్ గా డెవలప్ చేసే ప్రయత్నం చేయాలని సూచించారు. ఆదిలాబాద్‌లో ఐటీ టవర్ పూర్తి అయ్యాక...కంపెనీలు వచ్చేలా మంత్రి శ్రీధర్ బాబు కృషి చేయాలన్నారు. ఆదిలాబాద్‌లో ఎయిర్ పోర్ట్ కోసం వెయ్యి ఎకరాలు టౌన్ మధ్యలో సేకరించే ప్రయత్నం చేస్తున్నారని, దాని కారణంగా చాలా మంది ఇళ్లు కోల్పోయే పరిస్థితి ఉంటుందని, ఎయిర్ పోర్ట్ కోసం ఊరు బయట ప్రభుత్వ భూమిని చూడాలన్నారు.



### నిరుద్యోగులను మోసం చేసిన సీఎం

కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను నమ్మించి మోసం చేస్తోందని కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. జనం బాటలో భాగంగా ఆదిలాబాద్ డిస్ట్రిక్ట్ సెంట్రల్ లైబ్రరీ సందర్శించి నిరుద్యోగులతో మాట్లాడారు. అనేక వాగ్దానాలు, జాబ్ క్యాలెండర్ అని చెప్పి అధికారంలోకి వచ్చారని, అధికారంలోకి వచ్చాక ఒక్క కొత్త ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వలేదని ఆరోపించారు. వెంటనే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి. దాని ప్రకారం నియామకాలు జరపాలని కోరారు. గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లు, నియామకాలనే చేపడుతున్నారన్నారు. ఈ ప్రభుత్వంలో ఎప్పుడు నోటిఫికేషన్ వస్తుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. తక్షణమే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదిలాబాద్ జిల్లా లైబ్రరీలో కనీస వసతులు లేవని, లైబ్రరీలో కరెంట్ పోతే గంటలు గంటలు పోతోందని, కనీసం జనరేటర్ అయిన ఏర్పాటు చేయాలన్నారు.



## రిమ్స్‌లో దుర్వాసన..

- ఆస్పత్రిలో అన్ని సౌకర్యాలు కల్పించాలి
- జూనియర్ డాక్టర్స్ సమస్యలు పరిష్కరించాలి
- జాగృతి అధ్యక్షురాలు కవిత

జూనియర్ డాక్టర్స్ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కవిత కోరారు. జనం బాటలో భాగంగా ఆదిలాబాద్ లోని రిమ్స్ హాస్పిటల్ ను పరిశీలించి రోగుల ఇబ్బందులు తెలుసుకున్నారు. హాస్పిటల్ లో శానిటేషన్ చాలా దారుణంగా ఉందని, దుర్వాసన వస్తోందని మండిపడ్డారు. దీని గురించి డైరెక్టర్కు చెప్పామని, పాత ఏజెన్సీ మార్చినట్లు చెప్పారన్నారు. రోగులకు ఇక్కడకు వచ్చాక మంచి వాతావారణం ఉండాలని, గతంలో శానిటేషన్ కోసమే ప్రత్యేక బడ్జెట్ ఇచ్చే వారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా చేశారని ఫైర్ అయ్యారు. జిల్లాలో కార్డియాక్ అరెస్ట్ తో చిన్న వయసులోనే చాలా మంది చనిపోతున్నారని, ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ కు రావాలంటే చాలా సమయం పడుతోందన్నారు. ఇక్కడ పేషెంట్లను నాగ్ పూర్ కు వెళ్లామంటున్నారని తెలిసిందని, హాస్పిటల్ లో కార్డియాలజిస్ట్ ను నియమించాలని డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ లో పెద్ద ఎత్తున క్యాన్సర్ కేసులు కూడా నమోదవుతున్నాయని, అటవీ ప్రాంతంలో క్యాన్సర్ రావడానికి కారణాలపై కమిటీ వేయాలని కవిత కోరారు. రిమ్స్ హాస్పిటల్ లో విద్యార్థులు సూసైడ్ చేసుకుంటున్నారని, వారికి సరైన రెస్ట్ రూమ్స్, ఫెసిలిటీస్ కల్పించాలన్నారు.



## సోలార్ బ్యాటరీ చోరీ

సిర్పూర్ (టి), నవంబర్ 4 (ప్రభాత సమాచారం)
సిర్పూర్(టి) రేంజ్ పరిధిలోని ఇటిక్యాలపహాడ్ అటవీ ప్రాంతంలో ప్లాంటేషన్ పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన సోలార్ బ్యాటరీని గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. మంగళవారం అటవీశాఖ అధికారులు డాగ్ స్క్వాడ్‌తో పరిశీలించగా దుబ్బగూడ, నవేగాం గ్రామాల వైపు వెళ్లినట్లు తెలిపారు. త్వరలోనే నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎఫ్ఎస్ఓ మోహన్‌రావు తెలిపారు. కార్యక్రమంలో డాగ్‌స్క్వాడ్ ఇంచార్జీ అనిల్, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## బైకును ఢీ కొట్టిన లారీ
## యువకుడు మృతి





జన్నారం, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)
బైకుపై వెళ్తున్న వ్యక్తిని లారీ ఢీ కొట్టడంతో వ్యక్తి అక్కడి కక్కడే మృతి చెందాడు. ఈ ఘటన జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపిన వివరాల ప్రకారం.. జన్నారం మండలం సింగరాయిపేట గ్రామానికి చెందిన అడాయి మారుతి(25) మేస్త్రీగా పని చేస్తుంటాడు. రోజు మాదిరిగానే మంగళవారం కూడా సింగరాయి పేట నుంచి జన్నారంకు పని నిమిత్తం బయలుదేరాడు. వెనుక గంగాధర్‌ను కూర్చొబెట్టుకొని ఏపీ 01ఎస్ 150 అనే నెంబర్ గల బైకు పై బయలుదేరి వెళ్లారు. చింతగూడ గ్రామ సమీపం వద్దకు వెళ్లగానే ఏపీ39యూక్యూ6579 నెంబర్ గల లారీ అతివేగంగా వచ్చి బైకును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మారుతి, గంగన్నలు ఎగిరి పడ్డడంతో మారుతి తలకు తీవ్రగాయాలు కావడంతో మారుతి అక్కడికక్కడే మృతి చెందగా..గంగాధర్‌కు తీవ్రగాయాలయ్యాయి. ప్రమాదానికి కారణమైన లారీ ఆంధ్రప్రదేశ్ న్యూజీవీడుకు చెందినది. లారీ డ్రైవర్ కెలారి బలరామ కృష్ణ గా గుర్తించారు. మృతుని తండ్రి భీము ఇచ్చిన ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ బలరామకృష్ణపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అనూష తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో
## యువకుడికి గాయాలు


తాంసి, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)
తాంసి మండలంలోని వడ్డాది గ్రామానికి చెందిన జామిడి అనే యువ రైతు పొలంలో పనిచేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా, పైలట్ రాకేష్ ఆధ్వర్యంలో సిబ్బంది సకాలంలో స్పందించి ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం అతన్ని ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు.



# గూడెంలో నేడు 'కార్తిక' జాతర



దండేపల్లి, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)
మంచిర్యాల జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన మండలంలోని గూడెం సత్యనారాయణస్వామి ఆలయంలో బుధవారం కార్తిక పౌర్ణమి జాతర వైభవోపేతంగా నిర్వహించనున్నారు. ఉమ్మడి జిల్లాతోపాటు ఇతర జిల్లా లు, రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలిరానున్నారు. సుమారు లక్షమందికి తగ్గట్టుగా వసతులు కల్పిస్తున్నట్లు ఆలయ ఈవో శ్రీనివాస్ తెలిపారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఘాట్ రోడ్డు గుండా వెళ్లి, మెట్ల దారిగుండా దిగివచ్చేలా ఏర్పాట్లు చేశారు. సామూ హిక సత్యనారాయణ వ్రతాలకు అదనపు మండపా లు, ప్రసాద విక్రయాలకు అదనపు కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఘాట్ రోడ్డుగుండా దర్శనానికి వచ్చే భక్తులకు ఎండ తగలకుండా క్యూలైన్లపై చలువ పందిర్లు వేశారు. తాగునీరు, తదితర అవసరాలు అన్నీ అందుబాటులో ఉంచారు. వాహనాలకు గుట్టకింద ప్రత్యేకంగా పార్కింగ్ స్థలం ఏర్పాటు చేశారు. మంచిర్యాల డీసీపీ, ఏసీపీ ఆధ్వర్యంలో 400 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ఆలయాన్ని రంగు రంగుల పూలు, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు.



# టాటామ్యాజిక్‌ను ఢీకొట్టిన ట్రాక్టర్

### ఒకరు మృతి, ఇద్దరికి తీవ్రగాయాలు







నర్సాపూర్ (జి), నవంబర్ 4 (ప్రభాత సమాచారం)
మండలంలోని రాంపూర్ గ్రామ శివారు 61వ జాతీయ రహదారిపై మంగళవారం టాటామ్యాజిక్‌ను ట్రాక్టర్ ఢీకొన్న ఘట న లో ఒకరు మృతి చెందగా ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మామడ మండలం కొరటికల్‌కు చెందిన 11 మంది టాటామ్యాజిక్‌లో భైంసా మండలంలోని కామోల్ గ్రామానికి అంత్యక్రి యలకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో రాంపూర్ శివారులో నర్సా పూర్(జి) నుంచి నిర్మల్ వైపు వెళ్తున్న ట్రాక్టర్ అతివేగంగా వచ్చి టాటామ్యాజిక్‌ను ఢీకొట్టింది. ఘటనలో టాటా మ్యాజిక్ వాహనం ముందుభాగం పూర్తిగా దెబ్బతినడంతో డ్రైవర్ రాజే శ్వర్ (50), పక్కన కూర్చున్న చిన్నారెడ్డి క్యాబిన్‌లో ఇరుక్కుపోయారు. ట్రాక్టర్ డ్రైవర్ శంకర్ భార్య కిందపడడంతో చేయి విరిగింది. గమనించిన స్థానికులు రాజేశ్వర్, చిన్నారెడ్డిని బయటకు తీసి 108కు సమాచారం అందించగా నిర్మల్ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రాజేశ్వర్ మృతి చెందాడు. మృతుని కుమారుడు సంజీవ్ ఫిర్యాదు మేర కు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

**ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ**

నర్సాపూర్ జీ మండలం రాంపూర్ గ్రామ పరిసర ప్రాంతంలో గతంలో టాటా వెహికిల్, ట్రాక్టర్ ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. మంగళవారం జిల్లా ఎస్పీ జానకి షర్మిల ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోడ్డు భద్రత పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయవద్దని సూచించారు.

# చికిత్సపొందుతూ బైక్ మెకానిక్ మృతి



లక్సెట్టిపేట, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)
బాత్ రూమ్‌లో కాలుజారి కింద పడటంతో బైకు మెకానిక్ మృతి చెందిన ఘటన లక్సెట్టిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై గోపతి సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని ఆంధ్రా బోర్ కి చెందిన బైక్ మెకానిక్ ఎర్రోజుల సత్యనారాయణ(50) అక్టోబర్ 30న బాత్ రూమ్‌లో కాలు జారి పడ్డాడు. బీపీ ఎక్కువ కావడంతో కుటుంబ సభ్యులు గమనించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి తలలో బ్లడ్ క్లాట్ అయిందని తెల్పడంతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రతిమ హాస్పిటల్‌లో చేర్పించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇవాళ ఉదయం మరణించాడు. మృతునికి భార్య, ఇద్దరూ పిల్లలున్నారు. మృతుని అన్న ఎర్రోజుల శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గంజాయి కేసులో పదేళ్ల జైలు
### రూ. లక్ష జరిమానా

ఆదిలాబాద్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)
గంజాయి సరఫరా చేస్తున్న నిందితురాలికి పదేళ్ల జైలు శిక్షతో పాటు రూ. లక్ష జరిమానా విధిస్తూ జిల్లా మొదటి అదనపు జడ్జి శివరాంప్రసాద్ మంగళవారం తీర్పునిచ్చినట్లు లైజన్ అధికారి జి.పండరి తెలిపారు. 2024 ఫిబ్రవరి 29న మహారాష్ట్రలోని వాసిమ్ జిల్లా మాంగ్రూపీర్‌కు చెందిన మోహిని సంతోష్ రాక్రే అనే మహిళ ఒడిశా నుంచి ఆంధ్ర, తెలంగాణ మీదుగా స్కూటీలోని డిక్కీలో 28కిలోల ఎండు గంజాయిని మహారాష్ట్రకు తరలిస్తుండగా గుడిహత్నూర్ మండలంలోని మాన్నపూర్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. అప్పటి గుడిహత్నూర్ ఎస్సై సయ్యద్ ఇమ్రాన్ కేసు నమోదు చేశారు. పీపీ సంజయ్ కుమార్ వైరాగ్రే సాక్షు లను కోర్టులో ప్రవేశపెట్టగా నేరం రుజువుకావడంతో జడ్జి పైవిధంగా తీర్పునిచ్చారు.

## తృటిలో తప్పిన ప్రమాదం

ముథోల్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)
మండల కేంద్రంలోని చార్‌భాయ్ బీడీ కంపెనీ సమీపంలో మంగళవారం ఆర్టీసీ బస్సు, జీపు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో తృటిలో ప్రమాదం తప్పింది. ఎస్సై బిట్ల పెర్సిస్ తెలిపిన వివరాల మేరకు మండలం లోని ఆష్టా నుంచి ముథోల్ వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు ముథోల్ నుంచి లోకేశ్వరం మండలం వట్టోలికి వెళ్తున్న జీపు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఘటనలో జీపులో ఉన్న లోకేశ్వరం మండలం వట్టోలి గ్రామానికి చెందిన విజయభాస్కర్ రెడ్డికి ప్రాణాపాయం తప్పింది.

## కుళ్ళిన స్థితిలో మృతదేహం లభ్యం

తాండూర్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)
తాండూర్ మండలం రేచిని రోడ్డురైల్వే స్టేషన్ సమీపంలో కుళ్ళిన స్థితిలో మగ వ్యక్తి మృతదేహం లభ్యం అయినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ సురేష్ గౌడ్ మంగళవారం తెలిపారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదన్నారు. బ్లాక్ వైట్ లైనింగ్ గల షార్ట్, గోధుమ కలర్ రౌండ్ నెక్ టీ షర్ట్ ధరించి ఉన్నాడన్నారు. తెలిసిన వారు పీఎస్‌కు సమాచారం అందించాలన్నారు.

# మాల్టాలో అనుమానాస్పద స్థితిలో పిప్రివాసి మృతి



బజార్‌హత్నూర్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)
మండలంలోని పిప్రి గ్రామానికి చెందిన రామగిరి సాయికుమార్ (28) మాల్టా దేశంలో అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గుడిహత్నూర్ మండలంలోని ముత్నూర్‌కు చెందిన రాజు పిప్రి గ్రామంలో ఉన్న తన సమీప బంధువులు రామగిరి సాయికుమార్, అనిల్ మాల్టా వస్తే లక్షల్లో జీతాలు ఉన్నాయని చెప్పడంతో రూ. 6లక్షల చొప్పున సెర్బియా జాతి ఏజెంట్‌కు చెల్లించారు. 3 నెలల టూరిస్ట్ వీసా పంపగా అక్కడికి వెళ్లిన తర్వాత ఎలాంటి పని చూపించలేదు. అక్టోబర్ 30న సాయికుమార్ అపార్ట్‌మెంట్ పైనుంచి కిందపడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అనిల్ మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందిం చాడు. పిప్రి గ్రామానికి చెందిన ప్రవాసీ మిత్ర లేబర్ యూనియన్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ కొమ్ము శశిమాల తెలంగాణ స్టేట్ ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ సభ్యులు స్వదేశ్ పరికిపండ్లకు విషయం చెప్పడంతో మాల్టాలోని భారత రాయబార కార్యాలయానికి మెయిల్ ద్వారా బాధితుని వివరాలు పంపించారు. శవ పరీక్షల అనంతరం స్వదేశానికి పంపే ఏర్పాట్లు చేస్తామని భారత రాయబార కార్యాలయం తెలిపింది.






# ఉత్సాహంగా జిల్లా స్థాయి యువజనోత్సవాలు

**ఆదిలాబాద్ జిల్లా అన్ని రంగాల్లో ముందుండాలి - జిల్లా గుస్సాడీ కళాకారునికి పద్మశ్రీ అవార్డు రావడం గర్వకారణం**

**జిల్లా యువజనోత్సవంలో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా**

**ఆదిలాబాద్, నవంబర్ 4 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని జడ్పీ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాలు ఉత్సాహంగా సాగాయి. నృత్యాలు, పాటలు, నాటికలతో యువత హెూరెత్తించారు. జిల్లా యువత చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించి ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాలు కార్యక్రమాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో విద్యార్థులు, యువత, కళాకారుల ఆకర్షణీయమైన సాం స్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్ స్టాళ్లను కలెక్టర్ సందర్శించి విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... ఆదిలాబాద్ జిల్లా అన్ని రంగాల్లో ముందుండాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ కృషి చేయా లన్నారు. విద్యార్థి దశలోనే మంచి మార్గంలో నడవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. అందుకే జిల్లాలో ఆరోగ్య పాఠశాల కార్యక్రమంను ప్రారంభించామని, ఆరోగ్యంగా ఉంటేనే విద్యలో, జీవితంలో విజయం సాధించవచ్చని అన్నారు. ఉన్నత విద్యాపరంగా విద్యార్థులు ఐఐటీ, నీట్, జెఈఈ లాంటి జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వారి స్టార్ 50, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పథకాలు అమలులో ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాలను విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలు, సంప్రదాయ కళల పట్ల యువతకు అవగాహన కల్పించాలన్నారు. గుస్సాడీ నృత్యానికి ఉమ్మడి ఆది లాబాద్ జిల్లా కళాకారుడు కనక రాజు పొందిన పద్మశ్రీ పురస్కారం మనకు గర్వకారణమని తెలిపారు. అలాగే మహువ లడ్డుకి ఇటీవల లభించిన జాతీయ స్థాయి గుర్తింపు, ప్రధాని మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రస్తావన మన జిల్లాకు ప్రత్యేక గౌరవం తీసుకొచ్చాయని కలెక్టర్ గుర్తుచేశారు. మారు మూ ల ప్రాంతాల్లో రక్తహీనత నివారణకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, జిల్లా బిసి సంక్షేమ అధికారి రాజలింగు, డివైఎస్ఓ శ్రీనివాస్, అధికారులు, విద్యార్థులు, యువత, పోషకులు, కవులు, కళాకారులు, ప్రజలు పాల్గొన్నారు.

















